తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక



హైదరాబాద్ | సంపుటి : 5 | సంచిక : 307 | ఎడిటర్ - డా. బి. అనిల్ కుమార్ | బుధవారం 20.05.2026 | పేజీలు : 12 | వెల : 6/-

- సంచలనంగా మారుతున్న పోలీస్ ఉన్నతాధికారుల 'రాసలీలలు'..
- వేధింపులు తాళలేక ఫిర్యాదుల బాట పడుతున్న లేడీ కానిస్టేబుళ్లు, మహిళా ఎస్సైలు!
- ఇటీవలి వరుస ఘటనలతో అప్రతిష్టపాలు అవుతున్న పోలీస్ వ్యవస్థ
- దొరికిన వారు కొందరే.. దొరకని వారు ఎందరో?

విజేత, ఎడిటర్ డా.బి.అనిల్ కుమార్ : సమాజంలో శాంతిభద్రతలను కా పాడాల్సిన రక్షకభట నిలయాలు కామాంధులకు నిలయాలుగా మారుతున్నాయా? బాధితులకు అండ గా నిలవాల్సిన ఖాకీ బాసులు.. తమ పరిధిలోని కింది స్థాయి మహి ళా సిబ్బందిపైనే కన్నేస్తున్నారా? ఇటీవల తెలుగు రాష్ట్రాల్లో సంచల నం సృష్టిస్తున్న వరుస ఘటనలు చూస్తుంటే అవుననే అనక తప్పడం లేదు. శాంతిభద్రతలను పర్యవేక్షించాల్సి న కొందరు పోలీస్ ఉన్నతాధికారు లు కామంతో కళ్లు మూసుకుపోయి ప్రవర్తిస్తున్న తీరు.. సమర్థవంతమైన పోలీస్ వ్యవస్థ ప్రతిష్ట ను మంటగలుపుతోంది. డిపార్ట్ మెంట్‌లోని లేడీ కానిస్టేబుళ్లు, మహిళా ఎస్సైల పై జరుగుతున్న లైంగిక వేధింపు లు, కొందరు అధికారుల 'రాసలీలల' వ్యవహారాలు ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి.

వేధింపులు తాళలేక.. ఫిర్యాదుల బాట!

సాధారణ మహిళలకే కాదు.. స్వయంగా లా అండ్ ఆర్డర్ కాపాడే మహిళా పోలీసులకు కూడా డిపార్ట్ మెంట్‌లో రక్షణ కరువైందనే చేదు నిజం ఇటీవల వెలుగుచూసిన కొన్ని ఘటనల ద్వారా స్పష్టమవు తోంది. నైట్ డ్యూటీల పేరుతో, అద నపు బాధ్యతల సాకుతో లేడీ కానిస్టేబుళ్లను ఏకాంతంగా కలవాలని ఒత్తిడి చేయడం, లొంగకపోతే మెమోలు జారీ చేస్తామని, ఇబ్బందికరమైన ప్రాంతాలకు బదిలీలు చేయిస్తామని బెదిరించడం కొంద రు ఉన్నతాధికారులకు పరిపాటిగా మారింది.గతంలో గుట్టుచప్పుడు కాకుండా సాగిన ఈ వ్యవహారాలు.. ఇప్పుడు బాధితులు ధైర్యంగా ముందుకు రావడంతో బట్టబయలవుతున్నాయి. ఉన్నతాధికారుల టా ర్చర్‌ను భరించలేక స్వయంగా లేడీ కానిస్టేబుళ్లు, మహిళా ఎస్సైలు ఉన్నత స్థాయి అధికారులకు, మానవ హక్కుల కమిషన్‌కు, అంతర్గత ఫి ర్యాదుల కమిటీలకు (ICC) లిఖితపూర్వకంగా ఫిర్యాదులు చేస్తున్నా రు.

దొరికిన వారు కొందరే.. దొరకని వారు ఎందరో?

ఇటీవల కాలంలో రాష్ట్రంలోని వేర్వేరు జిల్లాల్లో కింది స్థాయి సిబ్బందితో కొందరు అధికారులు సాగించిన వాట్సాప్ చాటింగ్‌లు, ఆడియో రికార్డింగ్‌లు, ఏకాంతంగా ఉన్న వీడియోలు సోషల్ మీడియాలో లీక్ అయి సంచలనం సృష్టించాయి. ఈ ఘటనలపై డిపార్ట్ మెంట్ విచారణలు జరిపి, కొందరిని సస్పెండ్..

2 »

పాలమూరు ప్రాజెక్టులకు లైన్ క్లియర్

: పెండింగ్ బిల్లుల చెల్లింపునకు సీఎం గ్రీన్ సిగ్నల్

- భూసేకరణ ప్రక్రియను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయండి
- పెండింగ్ బిల్లుల చెల్లింపునకు ప్రభుత్వం సిద్ధం
- ప్రాజెక్టుల పురోగతిపై నిరంతర పర్యవేక్షణ ఉండాలి
- ఎంసీఆర్ హెచ్ఆర్‌డీలో పాలమూరు ప్రజాప్రతినిధులతో సీఎం సమీక్ష

విజేత, హైదరాబాద్, మే 19 : ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన మంత్రులు, శాసనసభ్యులతో ఎంసీఆర్ హెచ్ఆర్‌డీలో నిర్వహించిన సమావేశంలో పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుతో పాటు జిల్లాలోని ఇతర సాగునీటి ప్రాజెక్టుల భూసేకరణ ప్రక్రియను యుద్ధ ప్రాతిపదికన త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ భూసేకరణ నిధుల విషయంలో ఎలాంటి జాప్యం జరగకుండా వెంటనే చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకుంటామని, పెండింగ్ బిల్లులను చెల్లించడానికి కూడా ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన స్పష్టం చేశారు. అలాగే జిల్లా మంత్రులు సంబంధిత అధికారులతో సమీక్షలు నిర్వహించి ప్రాజెక్టుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. ఈ కీలక సమావేశంలో మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యేలు కసిరెడ్డి నారాయణరెడ్డి, జి. మధుసూదన్ రెడ్డి, టి. మేఘా రెడ్డి, కె. రాజేశ్ రెడ్డి, వంశీకృష్ణ, వీర్లపల్లి శంకరయ్య, బండ్ల కృష్ణమోహన్ రెడ్డిలతో పాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు పాల్గొన్నారు.

హైదరాబాద్ ఆఫీస్ మార్కెట్ ఆల్ టైమ్ రికార్డ్..

రికార్డు స్థాయిలో పెరిగిన అద్దెలు

- తొలి త్రైమాసికంలో 31.5 లక్షల చ.అ. ఆఫీస్ స్థలం లీజింగ్
- గతేడాదితో పోలిస్తే 21.6 శాతం వృద్ధి నమోదు
- మొత్తం లీజింగ్‌లో మాదాపూర్ వాటానే 91 శాతం
- కొత్త సరఫరా లేకపోవడంతో తగ్గిన ఖాళీలు.. పెరిగిన అద్దెలు
- ఐటీ-బీపీఎం, ఫ్లెక్సిబుల్ వర్క్‌స్పేస్‌ల నుంచే అధిక డిమాండ్

2 »

కనీసం గోనె సంచులు కూడా సమకూర్చలేకపోతున్నారు

- మొక్కజొన్న రైతులు పడుతున్న ఇబ్బందులపై బీఆర్ఎస్ ధ్వజం
- అన్నదాతలు రోడ్లపై అల్లాడుతున్నారన్న గండ్ర
- రేవంత్ నకిలీ రైతు బిడ్డ అని ఎద్దేవా

విజేత, హైదరాబాద్, మే 19 : తెలంగాణలో ధాన్యం, మొక్కజొన్న కొనుగోళ్లలో రైతులు ఇబ్బంది పడుతున్నారంటూ ప్రతిపక్ష బీఆర్ఎస్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తింది. ముందస్తు ప్రణాళికా లోపం వల్లే అన్నదాతలు రోడ్లపై అల్లాడుతున్నారని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఆరోపించారు. కనీసం గోనె సంచులు సమకూర్చడంలో కూడా రేవంత్ రెడ్డి సర్కార్ విఫలమైందని మండిపడ్డారు. ముఖ్యమంత్రికి 75 సార్లు ఢిల్లీ వెళ్లడానికి సమయం ఉంది కానీ, రైతుల కష్టాలు పట్టించుకోవడానికి తీరిక లేదని... రేవంత్ 'నకిలీ రైతు బిడ్డ' అని గండ్ర ఎద్దేవా చేశారు. క్వింటాకు 7 కిలోల తరుగు తీస్తూ రైతులను దోచుకుంటున్నారని, గతంలో కేసీఆర్ కరోనా సమయంలోనూ ప్రతి గింజా కొన్నారని తెలిపారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి కొనుగోళ్లు వేగవంతం చేయకపోతే బీఆర్ఎస్ తరపున పోరాటాలు ఉధృతం చేస్తామని గండ్ర హెచ్చరించారు.

భారత పర్యటనకు రష్యా అధ్యక్షుడు పుతిన్

2 »

బండి సంజయ్ రాజీనామా చేయాలనడం సరికాదు

- కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి

2 »

సోషల్ మీడియాను షేక్ చేస్తున్న 'కాక్రోచ్ జనతా పార్టీ'?

2 »

భారత పర్యటనకు రష్యా అధ్యక్షుడు పుతిన్..

మొదటిపేజీ తరువాయి..

విజేత, న్యూ ఢిల్లీ, మే 19 : రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఈ ఏడాది సెప్టెంబర్ 12, 13 తేదీల్లో భారత్ లో పర్యటించనున్నారు. భారత్ ఆతిథ్యమిస్తున్న 18వ బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సులో పాల్గొనేందుకు ఆయన ఢిల్లీ రానున్నట్లు ఆ దేశ అధ్యక్ష భవనం 'క్రెమ్లిన్' మంగళవారం అధికారికంగా ధృవీకరించింది. భారత్, రష్యా మధ్య వ్యూహాత్మక, రక్షణ రంగ బంధం బలపడుతున్న తరుణంలో పుతిన్ పర్యటన ఖరారు కావడం ప్రాధాన్యం సంతరించుకుంది. గత డిసెంబర్‌లో జరిగిన 23వ భారత్-రష్యా వార్షిక సదస్సు కోసం పుతిన్ ఢిల్లీకి వచ్చారు. ఆ సమయంలో మోదీతో కలిసి ద్వైపాక్షిక సంబంధాల విస్తరణపై చర్చలు జరిపారు. ఆ పర్యటన జరిగిన ఏడాదిలోపే పుతిన్ రెండోసారి భారత్‌కు వస్తుండటం గమనార్హం. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం 2022లో ప్రారంభమైన తర్వాత పుతిన్ గతేడాది డిసెంబర్‌లోనే మొదటిసారి భారత్‌లో అడుగుపెట్టారు. దానికి ముందు ఆయన 2021లో ఢిల్లీని సందర్శించారు. భారత్-రష్యా మధ్య ఏటా ఒకసారి ఇరు దేశాల అధినేతలు భేటీ అయ్యే సంప్రదాయం ఉంది. ఒక ఏడాది భారత్‌లో జరిగితే, మరో ఏడాది రష్యాలో ఈ వార్షిక సదస్సు జరుగుతుంది. భారత్ నేతృత్వంలో



ఢిల్లీలో జరగబోయే ఈ ప్రతిష్ఠాత్మక బ్రిక్స్ సదస్సులో.. ప్రపంచ భద్రతా సవాళ్లు, ఆర్థిక సహకారం బలోపేతం చేయడం వంటి కీలక అంశాలపై సభ్య దేశాల అధినేతలు చర్చించనున్నారు.

బండి సంజయ్ రాజీనామా చేయాలనడం సరికాదు : కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి

మొదటిపేజీ తరువాయి..

విజేత, హైదరాబాద్, మే 19 :
బండి సంజయ్ ని కేంద్రమంత్రి పదవి నుంచి దించాలని, రాజీనామా చేయించాలని సొంత పార్టీ ఎంపీలే ప్రయత్నిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, ఎంపీ మల్లు రవి అన్నారు. కానీ అది మంచి పద్ధతి కాదని అన్నారు. ఆయనను పదవిలో నుంచి దించేస్తే తాము వస్తామని కొందరు భావిస్తున్నారని ఆరోపించారు. ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, కుమారుడు బండి భగీరథ్ తప్పు చేస్తే బండి సంజయ్ మంత్రి

పదవికి రాజీనామా చేయాలనడం సరికాదని అన్నారు. బండి సంజయ్ తన కుమారుడిని దాచిపెట్టకుండా చట్టానికి లొంగిపోయేలా చేసి బాధ్యతాయుతంగా వ్యవహరించారని కితాబిచ్చారు. మద్యం పాలసీ కేసులో కవిత జైలుకు వెళ్ళినప్పుడు కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావు రాజీనామా చేశారా అని ప్రశ్నించారు. ఇలాంటి అంశాల్లో పార్టీలకు అతీతంగా వ్యవహరించాలని సూచించారు. పిల్లలు అన్నాక తప్పు చేస్తారని, కానీ దానిని రాజకీయం చేయడం సరికాదని అన్నారు. బండి సంజయ్ తన కుమారుడిని దాచిపెట్టకుండా సరెండర్ చేశారని గుర్తు చేశారు.

సోషల్ మీడియాను షేక్ చేస్తున్న
'కాక్రోచ్ జనతా పార్టీ'?

మొదటిపేజీ తరువాయి..

విజేత, హైదరాబాద్, మే 19 :
సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ చేసిన ఓ వ్యాఖ్య.. ఇప్పుడు సోషల్ మీడియాలో ఓ కొత్త రాజకీయ ఉద్యమానికి దారితీసింది. 'మై భీ కాక్రోచ్' (నేను కూడా బొద్దింకనే) అనే నినాదంతో 'కాక్రోచ్ జనతా పార్టీ' (CJP) ఆన్‌లైన్‌లో సంచలనం సృష్టిస్తోంది. యువత ఎదుర్కొంటున్న సమస్యలను వ్యంగ్యంగా, హాస్యంగా ప్రస్తావిస్తూ ఈ పార్టీ లక్షలాది మందిని ఆకర్షిస్తోంది.

అసలేం జరిగింది?

మే 15న ఓ కేసు విచారణ సందర్భంగా సీజేఐ సూర్య కాంత్, ఉపాధి లేని యువతను ఉద్దేశించి "కాక్రోచెస్ (బొద్దింకలు)" లాగా ఉన్నారంటూ వ్యాఖ్యానించారని మీడియాలో వార్తలు వచ్చాయి. అయితే, ఆ మరుసటి రోజే ఆయన స్పందిస్తూ, తన వ్యాఖ్యలను తప్పుగా ప్రచారం చేశారని, దేశ యువతను కాకుండా

నకిలీ డిగ్రీలతో న్యాయవృత్తిలోకి వచ్చేవారిని ఉద్దేశించి అన్నానని స్పష్టత ఇచ్చారు. యువతను "వికసిత భారతానికి స్తంభాలు" అని ప్రశంసించారు.

పుట్టుకొచ్చిన కొత్త పార్టీ

ఈ నేపథ్యంలోనే బోస్టన్ యూనివర్సిటీలో చదువుతున్న అభిజీత్ దీప్కే అనే విద్యార్థి 'కాక్రోచ్ జనతా పార్టీ'ని ప్రారంభించాడు. 'సెక్యులర్, సోషలిస్ట్, డెమోక్రటిక్, లేజీ' అనేది పార్టీ నినాదం. నిరుద్యోగిగా, సోమరిగా, నిత్యం ఆన్‌లైన్‌లో ఉండేవారు ఈ పార్టీలో సభ్యులుగా చేరవచ్చని వ్యంగ్యంగా ప్రకటించారు. ప్రారంభమైన 48 గంటల్లోనే ఈ పార్టీకి సంబంధించిన వెబ్‌సైట్, గీతం కూడా విడుదలయ్యాయి. ఎక్స్‌లో 40,000, ఇన్‌స్టాగ్రామ్‌లో 5.5 లక్షల మంది ఫాలోవర్లతో దూసుకెళుతోంది. దాదాపు లక్ష మందికి పైగా ఆన్‌లైన్‌లో సభ్యులుగా చేరారు.

నీట్ పేపర్ లీక్ వంటి అంశాలపై స్పందిస్తూ విద్యాశాఖ మంత్రి రాజీనామాకు డిమాండ్ చేయడం, సీబీఎస్ఈ రీచెక్కింగ్ ఫీజులు రద్దు చేయాలని కోరడం వంటి చర్యలతో ఇది కేవలం మీమ్ కాదని, యువత గొంతుకగా మారుతోందని స్పష్టమవుతోంది. తృణమూల్ కాంగ్రెస్ ఎంపీలు మహువా మొయిత్రా, కీర్తి ఆజాద్ వంటి ప్రముఖులు కూడా ఈ పార్టీలో చేరడం విశేషం. మహువాను "ప్రజాస్వామ్య ఫైటర్"గా పార్టీ స్వాగతించింది. భారత యువత చాలా అవగాహనతో ఉన్నారని, తమ అసంతృప్తిని ప్రజాస్వామ్య పద్ధతిలోనే తెలియజేస్తారని వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే పేర్కొన్నాడు.

హైదరాబాద్ ఆఫీస్ మార్కెట్ ఆల్ టైమ్ రికార్డ్..
రికార్డు స్థాయిలో పెరిగిన అద్దెలు

మొదటిపేజీ తరువాయి..

విజేత, హైదరాబాద్, మే 19 :
హైదరాబాద్ ఆఫీస్ మార్కెట్ సరికొత్త చరిత్ర సృష్టించింది. ఈ ఏడాది మొదటి త్రైమాసికంలో (జనవరి-మార్చి) ఆల్ టైమ్ రికార్డు స్థాయిలో ఆఫీస్ స్థలాల లీజింగ్ కార్యకలాపాలు జరిగాయి. ఈ మూడు నెలల్లో ఏకంగా 31.5 లక్షల చదరపు అడుగుల (ఎంఎస్ఎఫ్) స్థలం లీజుకు వెళ్లింది. గతేడాది ఇదే సమయంతో పోలిస్తే ఇది 21.6 శాతం అధికం. ప్రముఖ వాణిజ్య రియల్ ఎస్టేట్ సేవల సంస్థ కుష్‌మన్ అండ్ వేక్‌ఫీల్డ్ విడుదల చేసిన నివేదికలో ఈ విషయాలు వెల్లడయ్యాయి. దేశవ్యాప్తంగా జరిగిన మొత్తం ఆఫీస్ లీజింగ్ (సుమారు 2.2 కోట్ల చ.అ.)లో హైదరాబాద్ వాటానే 14 శాతంగా ఉండటం నగర ప్రాముఖ్యతను తెలియజేస్తోంది. ఈ త్రైమాసికంలో జరిగిన లావాదేవీల్లో సింహ భాగం భారీ ఒప్పందాలే కావడం గమనార్హం. లక్ష చదరపు అడుగులు, అంతకంటే ఎక్కువ విస్తీర్ణం ఉన్న డీల్స్ మొత్తం లీజింగ్‌లో 81

శాతం వాటాను ఆక్రమించాయి. ఈ మొత్తం కార్యకలాపాల్లో అత్యధికంగా 91 శాతం లీజింగ్ ఒక్క మాదాపూర్‌లోనే జరగడం ఆ ప్రాంత ఆధిపత్యాన్ని స్పష్టం చేస్తోంది. ఈ క్వార్టర్‌లో నగరంలో కొత్తగా ఆఫీస్ భవనాల నిర్మాణం పూర్తి కానప్పటికీ, డిమాండ్ మాత్రం బలంగా కొనసాగింది. ఫలితంగా నికరంగా 22.1 లక్షల చదరపు అడుగుల స్థలం వినియోగంలోకి వచ్చింది. దీంతో నగరవ్యాప్తంగా ఖాళీగా ఉన్న ఆఫీస్ స్థలాల శాతం 20.22 శాతానికి తగ్గింది. ముఖ్యంగా మాదాపూర్‌లో ఖాళీలు కేవలం 7.5 శాతానికే పరిమితం కాగా, అక్కడి ఏ-గ్రేడ్ భవనాల్లో ఇది అత్యంత తక్కువగా 4.8 శాతంగా నమోదైంది. పెరిగిన డిమాండ్, తగ్గిన ఖాళీల ప్రభావంతో నగరంలో ఆఫీస్ అద్దెలు కూడా రికార్డు స్థాయికి చేరాయి. సగటున చదరపు అడుగు అద్దె గతేడాదితో పోలిస్తే 11.6 శాతం పెరిగి రూ. 92.2కు చేరింది. మాదాపూర్‌లో ఇది గరిష్ఠంగా రూ. 105.5గా ఉండగా, గచ్చిబౌలిలో కాస్త తక్కువగా రూ. 72.3గా ఉంది. ఐటీ-బీపీఎం రంగం 36 శాతంతో లీజింగ్‌లో అగ్రస్థానంలో నిలవగా, ఫ్లెక్సిబుల్ వర్క్‌స్పేస్ (30 శాతం), బీఎఫ్ఎస్ఐ (23 శాతం) రంగాలు ఆ తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. ప్రముఖ అంతర్జాతీయ ఆర్థిక సంస్థలు నగరంలో తమ కార్యకలాపాలను విస్తరించడం ఈ వృద్ధికి మరింత ఊతమిచ్చింది.

ఖాతీరు లేని ఖాకీ 'కామం'..

మొదటిపేజీ తరువాయి..

చేయడం, మరికొందరిని లూప్ లైన్‌కు బదిలీ చేయడం వంటి చర్యలు చేపట్టింది. అయితే, ఇవి కేవలం వెలుగులోకి వచ్చిన కొన్ని నమూనాలు మాత్రమేనని, క్షేత్రస్థాయిలో జరుగుతున్న దారుణాలు ఇంకా ఎన్నో ఉన్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. "దొరికిన వారు దొంగలు.. దొరకని వారు దొరలు" అన్న చందంగా, ఉద్యోగం పోతుందనే భయంతోనో, సమాజంలో అవమానం జరుగుతుందనే ఆందోళనతోనో ఎంతోమంది మహిళా సిబ్బంది లోలోపల నలిగిపోతూ, నోరు మెదపకుండా భరిస్తున్న పరిస్థితి ఉంది.

మంటగలుస్తున్న వ్యవస్థ ప్రతిష్ఠ

ఒకటి రెండు నల్ల గొర్రెల ప్రవర్తన వల్ల, నిరంతరం ప్రజల కోసం శ్రమిస్తూ, ప్రాణాలకు తెగించి పనిచేసే వేలాది మంది నిజాయితీ గల పోలీస్ అధికారుల పేరు దెబ్బతింటోంది. రక్షక వ్యవస్థపై ప్రజల్లో ఉన్న నమ్మకం సడలిపోయే ప్రమాదం ఏర్పడింది. మహిళా భద్రత కోసం ప్రత్యేక విభాగాలు నడుపుతున్న పోలీస్ శాఖలోనే.. సొంత మహిళా సిబ్బందికి రక్షణ కల్పించలేకపోవడం డిపార్ట్‌మెంట్‌కు పెద్ద మచ్చగా మారుతోంది.

కఠిన చర్యలు తీసుకుంటేనే మార్పు!

ఇప్పటికైనా ప్రభుత్వం, పోలీస్ ఉన్నతాధికారులు ఈ వ్యవహారాన్ని తీవ్రంగా పరిగణించాల్సిన అవసరం ఉంది. కేవలం బదిలీలతో సరిపెట్టకుండా, మహిళా సిబ్బందిని లైంగికంగా వేధిస్తున్న అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, డిస్మిస్ వంటి కఠినమైన చర్యలు తీసుకోవాలి. అప్పుడే డిపార్ట్‌మెంట్‌లోని కామాంధులకు వణుకు పుడుతుందని, పోలీస్ వ్యవస్థపై ప్రజల్లో, మహిళా సిబ్బందిలో తిరిగి నమ్మకం ఏర్పడుతుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

దేశం భయంకరమైన ఆర్థిక సంక్షోభాన్ని చూడబోతోంది
- మోదీ విధానాలపై రాహుల్ గాంధీ ఫైర్

విజేత, రాయిబరేలి, మే 19 :
దేశం ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న తరుణంలో ప్రధాని నరేంద్ర మోదీ విదేశాల్లో పర్యటిస్తున్నారని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విమర్శించారు. సొంత నియోజకవర్గమైన రాయ్‌బరేలీలో పర్యటించిన ఆయన చురువా హనుమాన్ ఆలయాన్ని సందర్శించిన సందర్భంగా మీడియాతో మాట్లాడారు. దేశంలో సంక్షోభ పరిస్థితులు ఉన్నాయని.. ప్రజలను బయటకు వెళ్లొద్దని ప్రధాని పిలుపునిచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. ఆయనేమో ప్రపంచమంతా చుట్టేస్తున్నారని రాహుల్ ఎద్దేవా చేశారు. ముందుముందు దేశంపై ఒక పెద్ద ఆర్థిక తుపాను విరుచుకుపడబోతోందని రాహుల్ గాంధీ హెచ్చరించారు. ''రాబోయే ఆర్థిక సంక్షోభం అదానీ, అంబానీ, మోదీని ఏమీ చేయలేదు. వాళ్లంతా తమ ప్యాలెస్‌లలో భద్రంగా ఉంటారు. కానీ దేశ యువత, సామాన్య ప్రజలు దీనివల్ల తీవ్రంగా దెబ్బతింటారు. ఇంతకుముందెన్నడూ చూడని భయంకరమైన ఆర్థిక సంక్షోభాన్ని దేశం చూడబోతోంది. కష్టకాలం ముందుంది. మోదీ ఆర్థిక విధానాలే ఇందుకు కారణం'' అని రాహుల్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ప్రధాని మోదీ ఐదు దేశాల

దౌత్య పర్యటనలో భాగంగా మంగళవారం రాత్రి ఇటలీ చేరుకోనున్నారు. అంతకుముందే ఆయన యూఏఈ, నెదర్లాండ్స్, స్వీడన్, నార్వే దేశాల పర్యటనలను పూర్తి చేసుకున్నారు. మరోవైపు పశ్చిమాసియాలో ఉద్రిక్తతల కారణంగా దేశం రానున్న రోజుల్లో తీవ్ర సంక్షోభం ఎదుర్కోనుందని మోదీ ఇటీవల హెచ్చరించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ప్రజలు పొదుపు చర్యలు పాటించాలని సూచించారు. బంగారం కొనొద్దని, ప్రజా రవాణాను వినియోగించుకోవాలని, వర్క్ ఫ్రమ్ హోమ్‌కు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. విదేశీ పర్యటనలను వాయిదా వేసుకోవాలని సూచించారు. ఈ నేపథ్యంలోనే రాహుల్ తాజాగా ఆయన్ను లక్ష్యంగా చేసుకొని విమర్శలు చేశారు.

ఉద్యోగులు, పెన్షనర్లకు
తెలంగాణ ప్రభుత్వం కొత్త హెల్త్ స్కీమ్

విజేత, హైదరాబాద్, మే 19 :
ఉద్యోగులు, పెన్షనర్ల ఆరోగ్య భద్రత కోసం తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వారికి మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కొత్తగా "ఎంప్లాయీ హెల్త్ కేర్ ట్రస్ట్"ను ఏర్పాటు చేసింది. ఈ కొత్త హెల్త్ స్కీమ్ అమల్లో భాగంగా రాష్ట్ర ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ అన్ని ప్రభుత్వ శాఖలకు అత్యవసర ఆదేశాలు జారీ చేసింది. ఈ పథకం ద్వారా ఉద్యోగులు, పెన్షనర్లు, వారి కుటుంబ సభ్యులకు వైద్య భద్రత కల్పించడమే తెలంగాణ ప్రభుత్వం లక్ష్యంగా కనిపిస్తోంది. ఉద్యోగుల ఆరోగ్య సేవలను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రత్యేక ట్రస్ట్ ఏర్పాటు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఉద్యోగుల పూర్తి సమాచారాన్ని సేకరించేందుకు ప్రభుత్వం ప్రత్యేక డ్రైవ్‌ను ప్రారంభించింది. ఆర్థిక శాఖ సూచనల ప్రకారం ప్రతి ఉద్యోగి, పెన్షనర్ తమ కుటుంబ సభ్యుల వివరాలతో సహా పూర్తి డేటాను తప్పని

సరిగా సమర్పించాలి. ఈ సమాచారం భవిష్యత్తులో ఆరోగ్య సేవలు, క్యాష్‌లెస్ చికిత్స వంటి ప్రయోజనాల కోసం ఉపయోగపడుతుంది. అన్ని శాఖల అధికారులు, ఉద్యోగుల వివరాలను ఐఎఫ్ఎంఐఎస్-హెచ్ఆర్ పోర్టల్లో మే 31వ తేదీలోపు అప్‌లోడ్ చేయాలని ఆదేశాలు జారీ అయ్యాయి. నిర్ణీత గడువులోగా సమాచారం నమోదు చేయాలని లేదంటే భవిష్యత్తులో ఆరోగ్య పథకాల ప్రయోజనాలు పొందడంలో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

విజేత
రంగారెడ్డి
రంగారెడ్డి, వికారాబాద్, మేడ్చల్ మల్కాజ్ గిరి

పురాతన శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయ పునర్నిర్మాణానికి గ్రామస్థుల వినతి.

- కలెక్టర్, ఆర్డీఓ, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్, ఆదిభట్ల సర్కిల్ డిప్యూటీ కమిషనర్‌కు ఫిర్యాదు.
- ఆలయం కూల్చివేతపై విచారణ జరిపించాలని డిమాండ్.

విజేత, ఇబ్రహీంపట్నం : ఆదిభట్ల సర్కిల్ పరిధిలోని కొంగర కలన్ 54 వ డివిజన్ చింతపల్లి గూడ గ్రామంలో పురాతన శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయాన్ని అక్రమంగా కూల్చివేశారని ఆరోపిస్తూ గ్రామస్థులు కలెక్టర్, ఆర్డీఓ, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్, జీహెచ్ఎంసీ ఆదిభట్ల సర్కిల్ డిప్యూటీ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ఆలయ పునర్నిర్మాణం చేపట్టడంతో పాటు బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. జీహెచ్ఎంసీ ఆదిభట్ల సర్కిల్ 54వ కొంగర కలాన్ డివిజన్ పరిధిలోని చింతపల్లి గూడ గ్రామ రెవెన్యూ పరిధిలో సర్వే నంబర్లు 9, 10, 11, 12లో గాజులబోడు ప్రాంతంలో సుమారు 100 సంవత్సరాల చరిత్ర కలిగిన శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయం ఉండేదని పేర్కొన్నారు. గ్రామ ప్రజలు ఈ ఆలయాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో పూజిస్తూ వస్తున్నారని తెలిపారు. అయితే ఇటీవల ఆ ప్రాంతంలో "ప్రగతి టౌన్ షిప్ పేరుతో వెంచర్ ఏర్పాటు చేసిన నిర్వాహకులు ఆలయాన్ని కూల్చివేశారని గ్రామస్థులు ఆరోపించారు. తమ ఆరాధ్య దైవంగా భావించే దేవాలయాన్ని తొలగించడం వల్ల గ్రామ ప్రజల మనోభావాలు తీవ్రంగా దెబ్బతిన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు కలెక్టర్, ఆర్డీఓ, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్, డిప్యూటీ కమిషనర్‌కు అందజేసిన ఫిర్యాదులో సంబంధిత అధికారులను వెంటనే సంఘటన స్థలానికి పంపించి విచారణ చేపట్టాలని, ఆలయాన్ని కూల్చివేసిన వెంచర్ నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా అక్రమంగా ధ్వంసమైన శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయాన్ని తిరిగి పునర్నిర్మించాలని కోరారు. భవిష్యత్తులో మరోసారి ఆలయంపై ఎలాంటి దౌర్జన్యాలు జరగకుండా తగిన రక్షణ చర్యలు చేపట్టాలని గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేశారు. ఈ వినతిపత్రంపై పలువురు గ్రామస్థులు సంతకాలు చేసి తమ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమములో దళిత చైతన్య వేదిక (డీసీవీ) రాష్ట్ర అధ్యక్షులు ఉక్కుల అశోక్, ఇంద్రమ్మ కమిటీ సభ్యులు జోగు శేఖర్, నాయకులు ఉడుతల రవి గౌడ్, శేరి రమేష్ తదితరులు గ్రామస్థులు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితాను పారదర్శకంగా రూపొందించడమే లక్ష్యం

- సర్కిల్ డిప్యూటీ కమిషనర్ బి.సత్యనారాయణ రెడ్డి.
- రాజకీయ పార్టీల ప్రతినిధులతో డిప్యూటీ కమిషనర్ సమావేశం.

విజేత, ఇబ్రహీంపట్నం : ఆదిభట్ల ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ ప్రక్రియలో భాగంగా ఆదిభట్ల సర్కిల్-15 కార్యాలయంలో మంగళవారం ఒక ముఖ్యమైన సమావేశం నిర్వహించారు. సర్కిల్ డిప్యూటీ కమిషనర్ బి.సత్యనారాయణ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ముఖ్య నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ మాట్లాడుతూ... ఓటర్ల జాబితాను పారదర్శకంగా, నమ్మకమైనదిగా రూపొందించడమే లక్ష్యంగా ప్రస్తుతం ప్రత్యేక ఓటర్ల సవరణ, మ్యాపింగ్ ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. జాబితాలో ఉన్న డబుల్ ఓటర్లు (రెండు చోట్ల ఓటు హక్కు ఉన్నవారు), మరణించిన ఓటర్లు (డెత్ ఓటర్లు), శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన ఓటర్ల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి, చట్టప్రకారం తొలగించేలా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ప్రస్తుతం జరుగుతున్న ఈ ఓటర్ల మ్యాపింగ్, సవరణ ప్రక్రియ విజయవంతం కావడానికి అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు, బూత్ స్థాయి ఏజెంట్లు (బిఎల్ఎస్) పూర్తి స్థాయిలో సహకరించాలని ఆయన కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా, జాబితాలో ఎలాంటి తప్పులు లేకుండా చూసేందుకు రాజకీయ పార్టీల సహకారం ఎంతో అవసరమని డిప్యూటీ కమిషనర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ బి సత్యనారాయణ రెడ్డి, ఎ.ఎం.సి శ్రీనివాస్, సర్కిల్ అధికారులు, సిబ్బందితో పాటు వివిధ ప్రముఖ రాజకీయ పార్టీలకు చెందిన ముఖ్య నాయకులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

పదవులు అలంకారం కోసం కాదు, గొప్ప బాధ్యత

- ఇబ్రహీంపట్నం నియోజకవర్గ మండలాలు, డివిజన్లకు కాంగ్రెస్ నూతన అధ్యక్షుల నియామకం.
- ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిని సన్మానించిన నూతన అధ్యక్షులు.

విజేత, ఇబ్రహీంపట్నం : పదవి అనేది అధికారం చెలాయించడానికి కాకుండా నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి, ప్రజలకు సేవ చేసేందుకు దక్కిన గొప్ప బాధ్యతగా తీసుకోవాలని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి తెలిపారు. కష్టపడి పనిచేసే కార్యకర్త ఏ స్థాయికైనా చేరుకోవటం కేవలం కాంగ్రెస్ లో మాత్రమే సాధ్యమని చెప్పారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని మండలాలు, జీహెచ్ఎంసీ డివిజన్లకు కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుల నియామకం ఇటీవల జరిగింది. ఇబ్రహీంపట్నం మండలానికి రావనమోని లింగం, ఇబ్రహీంపట్నం పట్టణానికి గౌస్ పాష, యాచారం మండలానికి మోతె శ్రీశైలం, మంచాల మండలానికి ఎడ్మ నరేందర్ రెడ్డి, అబ్దుల్లాపూర్ మెట్ కు బింగి దేవదాస్ గౌడ్, ఆదిబట్ల డివిజన్ కు రజినీకాంత్ గౌడ్, కొంగర డివిజన్ కు చెనగోని రమేశ్ ముదిరాజ్, తుర్కయంజాల్ డివిజన్ కు ఒర్సు శ్రీనివాస్, తొర్రూర్ కోసిగ ఐలయ్య, పెద్ద అంబర్ పేట్ డివిజన్ కు పండుగల రాజు, కుంట్లూర్ డివిజన్ కు బీమగోని భాస్కర్ గౌడ్ లను నియమిస్తూ... పీసీసీ ఇటీవల నియామక ఉత్తర్వులు జారీచేసింది. తమ కృషిని గుర్తించి, పార్టీ బాధ్యతలు అప్పగించిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిని నూతన అధ్యక్షులు కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యేను శాలువాలతో సన్మానించి, తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చాక... పేదల సంక్షేమమే ధ్యేయంగా ఎక్కడాలేని విధంగా కార్యక్రమాలు అమలుచేస్తోందని మల్ రెడ్డి చెప్పారు. ముఖ్యమంత్రి, మంత్రులను ఒప్పించి ప్రత్యేక నిధులతో ఇబ్రహీంపట్నం నియోజకవర్గం రూపురేఖలు మార్చివేస్తున్నట్లు చెప్పారు. ఇందిరమ్మ ఇళ్లు, రైతుభరోసా, రుణమాఫీ, మహిళలకు ఉచిత ప్రయాణం, రుణ పరిమితి పెంపు, పెన్షన్లు, విద్య, వైద్యంతో పాటు అనేక సంక్షేమ కార్యక్రమాలను పేదలకు అందిస్తున్నట్లు చెప్పారు. త్వరలో తీసుకురానున్న కుటుంబ బీమా పథకం పేదలకు భరోసాగా నిలువనుందన్నారు. ప్రభుత్వం చేపడుతున్న ఈ తరహా కార్యక్రమాలన్నీ పేదలకు అందాలంటే ప్రతీ కాంగ్రెస్ కార్యకర్త కంకణబద్ధులై పనిచేయాలని తెలిపారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో గతంలో కంటే రెట్టింపు మెజార్టీ కాంగ్రెస్ సాధిస్తుందన్న మల్ రెడ్డి. ఆ దిశగా ప్రతీ నాయకుడు, కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని పిలుపునిచ్చారు. నూతనంగా ఎన్నికైన నాయకులకు ఎమ్మెల్యే అభినందనలు తెలిపారు. కార్యకర్తలకు నిరంతరం అందుబాటులో ఉండి, అభివృద్ధిని చూసి ఓర్వలేక కొందరు చేస్తున్న విమర్శలను తిప్పికొట్టాలని చెప్పారు.

"ఓ పిలగో రాజిరెడి" జానపద పాటను ఆవిష్కరించిన డాక్టర్ మెతుకు ఆనంద్

విజేత,వికారాబాద్ ప్రతినిధి : వికారాబాద్ మండలం ఫుల్ మద్ది గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు భాస్కర్ కుమారుడు వినీత్ రూపొందించిన జానపద పాట ఓ పిలగో రాజిరెడ్డి ని వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ మంగళవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా డాక్టర్ మెతుకు ఆనంద్ మాట్లాడుతూ, జానపద పాటలు మన భారతదేశ సాంస్కృతిలో భాగమని, ఆ కళలను ఆదరించాలని కోరారు. అదేవిధంగా భవిష్యత్తులో వినీత్ ఇంకా ఎన్నో కార్యక్రమాలు చేసి మంచి పేరు సంపాదించాలని ఆకాంక్షించారు. బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు గయాజ్, పట్టణ అధ్యక్షుడు కుమ్మరిపల్లి గోపాల్ ముదిరాజ్, కౌన్సిలర్ పాండు ముదిరాజ్, కమాల్ రెడ్డి, సత్తయ్య, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఎస్ఎన్‌డీపీ నాలా పనుల త్వరగా పూర్తి చేయాలి

మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

విజేత, మహేశ్వరం : మహేశ్వరం నియోజకవర్గంలోని ఆర్కే పురం డివిజన్లో విజయపురి కాలనీలో పర్యటించిన మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, ఎస్ఎన్‌డీపీ నాలాల నిర్మాణ పనులు తీవ్రంగా ఆలస్యమవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కాలువల పనులు పూర్తికాకపోవడంతో ట్రాఫిక్ సమస్యలు, రాకపోకలకు అంతరాయం ఏర్పడుతోందన్నారు.ఇప్పటికే వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో పనులను వేగవంతం చేసి వెంటనే పూర్తి చేయాలని అధికారులను కోరారు. మధ్యలో నిలిచిపోయిన పనులను తిరిగి ప్రారంభించి, వర్షాల సమయంలో నగరం మునిగిపోకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, నగరాభివృద్ధి దృష్ట్యా మంచి ఆలోచనతో ఎస్ఎన్‌డీపీ నాలాల ప్రాజెక్టును ప్రారంభించారని, అయితే ప్రస్తుతం పనులు నత్తనడకన సాగుతున్నాయని విమర్శించారు. దాదాపు రెండు సంవత్సరాలుగా పనులు కొనసాగుతున్నప్పటికీ ఇంకా పూర్తి కాలేదని పేర్కొన్నారు.అలాగే నగరంలో చెత్త సమస్య, తాగునీటి ఇబ్బందులు కూడా తీవ్రమవుతున్నాయని తెలిపారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా జరుగుతోందని, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మున్సిపల్ శాఖ అధికారులు బాధ్యతగా పనిచేసి చెత్త తొలగింపు, కాలువల శుభ్రత, తాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు.వర్షాకాలానికి ముందే అన్ని డ్రైనేజీ, నాలాల పనులు పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. అలాగే నగరంలోని మూడు కార్పొరేషన్లకు స్పష్టమైన బాధ్యతలు కేటాయించి సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఆర్కే పురం డివిజన్, సరూర్ నగర్ డివిజన్, ఎన్టీఆర్ నగర్ డివిజన్ చెందిన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రాపర్టీ టాక్సీలు తగ్గించండి

- ఎమ్మెల్యే సబితా ఇంద్ర రెడ్డికి వినతి పత్రం అందించిన కాలనీవాసులు

విజేత, మహేశ్వరం : మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో విపరీతంగా పెరిగిన ప్రాపర్టీ టాక్సీలపై కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే గారి క్యాంప్ కార్యాలయంలో మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, కి వినతిపత్రం అందజేశారు.ఇటీవల జీహెచ్ఎంసీలో విలీనమైన ప్రాంతాలకు అనుగుణంగా టాక్సీల విధానం ఉండాలని, ప్రస్తుతం మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో అధికంగా టాక్సీలు వసూలు చేస్తున్నారని స్థానికులు పేర్కొన్నారు. హైదరాబాద్ జీహెచ్ఎంసి పరిధిలో అమలవుతున్న విధానాన్నే తమ ప్రాంతంలో కూడా అమలు చేయాలని వారు ఎమ్మెల్యే,ని కోరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, మాట్లాడుతూ, ప్రాపర్టీ టాక్సీల సమస్యపై జీహెచ్ఎంసి కమిషనర్‌తో చర్చించి, జీహెచ్ఎంసి పరిధిలో అమలులో ఉన్న విధానాన్ని మీర్‌పేట్ ప్రాంతంలో కూడా అమలు చేసే దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

విజేత
వరంగల్
వరంగల్, హన్మకొండ, మహబూబాబాద్, ములుగు, భూపాలపల్లి, జనగాం

వలస గిరిజనేతరులు ఏజెన్సీ నుండి వెళ్ళిపోవాలి

- ఆదివాసీల జోలికి వస్తే ఊరుకునేది లేదు..
- ఆదివాసీ పైన దాడి చేసిన వలస గిరిజనేతరుడి పైన క్రిమినల్ కేసులు పెట్టాలి..
- ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి...
- ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి...
- ఎల్ టి ఆర్ చట్టాన్ని అమలు చేయాలి.. Gsp రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి

విజేత. వెంకటాపురం. నూగురు : వెంకటాపురం మండల కేంద్రంలోత లండి రాంబాబు పైన జరిగిన దాడి యావత్తు ఆదివాసీ జాతి పైన జరిగిన దాడి గా ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి పేర్కొన్నారు.. వెంకటాపురం గ్రామానికి చెందిన తలండి రాంబాబు అనే ఆదివాసీ ఇంట్లోకి పట్టపగలే వెళ్లి వలస గిరిజనేతరుడి అనుచరులు రాంబాబు పైన తన కూతుర్ల పైన ఆదివారం దాడి చేసినట్లు బాధితులు చెప్పినట్టు నర్సింహా మూర్తి తెలిపారు. ఆదివారం సెలవు రోజు అని భావించి పక్క పథకం ప్రకారం ఆదివాసీల పైన దౌర్జన్యం చేసి దాడి చేయడం హేయమైన చర్య అన్నారు. ఆదివాసీ కుటుంబం పైన జరిగిన దాడిని ఖండిస్తూ ఆదివాసీ నవనిర్మాణ సేన ఆధ్వర్యంలో మంగళవారం మూడు వందల మంది తో ప్రధాన రహదారి పై ర్యాలీ నిర్వహించి రహదారి పై బైఠయించి . భారీ రాస్తారోకో నిర్వహించారు. రెండు కిలోమీటర్ల మేర వాహనాలు నిలిపోయాయి.సీఐ ముత్యం రమేష్,ఎస్సై కొప్పుల తిరుపతిరావు అక్కడికి చేరుకొని నిరసన కారులకు సర్ది చెప్పే ప్రయత్నం చేసిన వినకపోవడం తో ఎమ్మార్వో వేణుగోపాల్, ఎంపీడీఓ జుమ్మి లాల్ వచ్చి సమస్య తెలుసుకొన్నారు. వలస గిరిజనేతరుడు కబ్జా చేసిన ప్రభుత్వ భూమిని రెవిన్యూ డిపార్ట్మెంట్ స్వాధీనం చేసుకోవాలని , ఎల్ టి ఆర్ కేసు నమోదు చేయాలని ఎమ్మార్వో ని కోరినారు. గ్రామపంచాయతీ అనుమతి లేకుండా నిర్వహిస్తున్న బట్టల షాప్ ని తక్షణమే సీజ్ చేయాలని, అనుమతులు లేని అక్రమ నిర్మాణాలు జరుగుతుంటే మీరు ఏమి చేస్తున్నారని ఎంపీడీఓ జుమ్మి లాల్ ని నిలదీశారు. తలండి రాంబాబు పైన దాడి చేసిన వలస గిరిజనేతరుడి పైన ఎస్సి ఎస్టీ అట్రాసిటీ తో పాటు క్రిమినల్ కేసులు బనాయించాలని పోలీస్ వారిని కోరినారు. గిరిజనుడు అయిన తలండి రాంబాబు ఎటువంటి హాని కలిగించిన మరిన్ని కేసులు పెడతామని, ఇప్పటికే దాడికి పాల్పడ్డ వారి పైన కేసులు పెట్టినట్టు పోలీస్ వారు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వలస గిరిజనేతరుడు అయిన రాజమౌళి ఎటువంటి అనుమతులు లేని అక్రమ వ్యాపారాలను తక్షణమే సీజ్ చేయాలని పెద్ద ఎత్తున ఆదివాసీలు నినాదాలు చేశారు. మైదాన ప్రాంతం నుండి వలస వచ్చిన గిరిజనేతరులు ఈ ప్రాంతంలో అక్రమ వ్యాపారాలు చేసి ఆదివాసీలను దోచుకుంటున్నారని వారు అన్నారు. అక్రమ చొరబాటు దారుల ఆగడాలు రోజు రోజుకు మితి మీరుతున్నాయని అన్నారు. అధికార పార్టీ అండతో మదమేక్కి ఆదివాసీ కుటుంబం పైన దాడికి తెగపడ్డారని మండిపడ్డారు. 1970 తర్వాత ఏజెన్సీ కి వలస వచ్చిన గిరిజనేతరులను గుర్తించి తమ ప్రాంతాలకు ప్రభుత్వం పంపించాలని ప్రభుత్వాన్ని కోరినారు. వలస ఆదివాసీల వల్ల ఐదో షెడ్యూల్ ప్రమాదం లో పడినట్టు ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. 1/70 చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని జి ఎస్పీ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి ప్రభుత్వాన్ని కోరినారు. వలస గిరిజనేతరులు స్థానిక ఆదివాసీల పైన పెత్తనం చెలయిస్తున్నారని మండిపడ్డారు. వలస వాదులు ఏజెన్సీ వదిలి వెళ్లిపోవాలని అన్నారు. రాజకీయ పార్టీల అండతో వలసవాదులు రెచ్చిపోతున్నారని అన్నారు. ఈ కార్యక్రమం లో ఏ ఎన్ జిల్లా నాయకులు కుంజ మహేష్, జి ఎస్పీ జిల్లా అధ్యక్షులు పూనెం ప్రతాప్, వాజేడు మండల అధ్యక్షులు మొడెం నాగరాజు, వాసం నారాయణ, ఇర్ప బాబు, శివ, మండల నాయకులు ఉపసర్పంచ్ కంతి శంకర్, పాయం కిరణ్, మహిళా నాయకులు ముర్రం రామలక్ష్మి, పద్మ, రెండు మండలాల ఆదివాసీలు పాల్గొన్నారు

మంగ వాయి, ఎదిర పేసా గ్రామ సభలను తక్షణమే రద్దు చేయాలి

- జై ఆదివాసి యువశక్తి జిల్లా అధ్యక్షురాలు కొడిపే నయోమి

విజేత. వెంకటాపురం. నూగురు : ములుగు జిల్లా వెంకటాపురం మండలం లోని మంగ వాయి, ఎధిర గ్రామాలలో చట్ట విరుద్ధంగా అధికారులచే నిర్వహించి ఆమోదించిన పేసా గ్రామ సభలను తక్షణమే రద్దు చేయాలని జై ఆదివాసి యువశక్తి జిల్లా అధ్యక్షురాలు కొడిపె నయోమి డిమాండ్ చేశారు. పెసా చట్టం లోని సెక్షన్ : 4(1) ప్రకారం ఆ గ్రామంలోని ఓటు హక్కు కలిగిన వారు మాత్రమే పాల్గొని సర్పంచ్ అధ్యక్షతన లేదా సర్పంచ్ గైర్హాజరీ లో పేసా ఉపాధ్యక్షులు లేదా గ్రామ పెద్ద అధ్యక్షతన పేసా గ్రామసభ నిర్వహించాల్సి ఉండగా ఎలాంటి ఓటు హక్కు లేని పెసా కోఆర్డినేటర్ కొమరం ప్రభాకర్ మరియు మండల అధికారులు పాల్గొని చట్ట విరుద్ధంగా తీర్మానం చేయించడం జరిగిందని, అంతేకాక అట్టి తీర్మానాన్ని ఎన్నుకోబడిన పేసా కార్యదర్శి రికార్డు చేయకుండా మరియు పెసా అధ్యక్షులు, కార్యదర్శుల సంతకాలు లేకుండా అమాయక ప్రజలను మోసం చేస్తూ అధికారులు చట్ట విరుద్ధంగా అక్రమంగా ఆమోదించిన పేసా గ్రామ సభలను తక్షణమే రద్దుచేసి చట్ట ప్రకారం ప్రజల స్వయం నిర్ణయాధికారం ప్రకారం పేసా గ్రామ సభలను నిర్వహించాలని లేనిపక్షంలో ఇట్టి చట్ట విరుద్ధమైన పేసా గ్రామసభల తీర్మానాల మీద మరియు హాజరైన అధికారుల మీద న్యాయస్థానాన్ని, నేషనల్ ఎస్టీ కమిషన్ ను సంప్రదిస్తామని హెచ్చరించడం జరిగింది.

కిడ్నీలు ఫెయిల్ అయ్యాయనే మనస్తాపంతో యువకుడు ఆత్మహత్య

విజేత, గణపురం : గణపురం మండల కేంద్రానికి చెందిన జక్కు వినయ్ తండ్రి పేరు జక్కు రవీందర్ గత కొంత కాలంగా కిడ్నీ సంబంధిత వ్యాధి తో బాధపడుతున్నాడు ఎన్ని హాస్పిటల్స్ లో వైద్యం చేయించుకున్న ఆరోగ్యం మెరుగవ్వకపోవడంతో తీవ్ర మనస్తాపం చెంది పురుగుల మందు తాగి ప్రైవేట్ ఆసుపత్రి లో చికిత్స పొందుతూ ఈ రోజు ఉదయం 10 గంటలకు మృతిచెందాడు

గుండెపోటుతో ఎస్సీఆర్పీఎస్ నాయకుడు మృతి

విజేత, మహేశ్వరం : శంకర్ పల్లి మండలం, జన్వాడ గ్రామానికి చెందిన షెడ్యూల్డ్ క్యాస్ట్స్ రైట్స్ ప్రొటెక్షన్ సొసైటీ నాయకుడు అంతిగల్ల రాజు (41) మంగళ వారం గుండెపోటుతో మృతి చెందారు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం గురువారం ఉదయం 7 గంటలకు చేతిలో నొప్పి వస్తుందని చెప్పగా వెంటనే శంకర్ పల్లి లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. డాక్టర్ల సూచన మేరకు అక్కడినుండి గచ్చిబౌలిలోని కాంటినెంటల్ హాస్పిటల్ కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఉదయం 9 గంటలకు తుది శ్వాస విడిచారు. మృతుడికి కూతురు, కుమారుడు ఇద్దరు పిల్లలు ఉన్నారు. అంతే గల రాజు మృతితో ఆయన కుటుంబం శాఖ సముద్రంలో మునిగిపోయింది. గ్రామంలో ఎవరికి సమస్య వచ్చినా తన సమస్యగా భావించి స్పందించే వారిని, అలాంటి వ్యక్తి మృతి చెందడం బాధాకరమని గ్రామస్తులు తెలిపారు. అశ్రునయనాల మధ్య మంగళవారం సాయంత్రం ఆయన స్వ గ్రామంలో అంత్యక్రియలు నిర్వహించారు.

ధాన్యం కొనుగోలులో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

విజేత, గణపురం: గణపురం మండలం ధాన్యం కొనుగోలులో అక్రమాలకు పాల్పడి రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే రైస్ మిల్లులను సీజ్ చేయడంతో పాటు పోలీస్ కేసులు నమోదు చేస్తామనిభూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు హెచ్చరించారు.మంగళవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ లతో కలిసి గణపురంలోని జానకిరామ్ రైస్ మిల్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యం దిగుమతి జరుగుతున్నప్పటికీ రైతులకు ట్రక్ షీట్లు ఇవ్వకపోవడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. కాంటా పూర్తయ్యిన వెంటనే రైతులకు ట్రక్ షీట్లు ఇవ్వాలని, ఆలస్యం ఎందుకు జరుగుతోందని సంబంధిత అధికారులను ప్రశ్నించారు. ట్రక్ షీట్లు ఇవ్వకుండా ధాన్యాన్ని మిల్లులకు తరలించడం సరైన విధానంకాదనిపేర్కొన్నారు.ధాన్యం కొనుగోలులో రైతులను ఎట్టి పరిస్థితుల్లోనూ ముంచరాదని, ఇటువంటి చర్యల వల్ల జిల్లాకు చెడ్డ పేరు వస్తుందని స్పష్టం చేశారు. అక్రమాలకు పాల్పడితే ఎవరినీవదిలిపెట్టమని,మిల్లులను సీజ్ చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులకు న్యాయం జరిగే విధంగా పనిచేస్తే పూర్తి సహకారం ఉంటుందని, కానీ అక్రమాలను సహించబోమని తెలిపారు.గత ఎనిమిదేళ్లుగా జరుగుతున్న దోపిడీ పద్ధతులు ఇకపై కొనసాగకుండా తక్షణమే సరిచేసుకోవాలని సూచించారు. అన్ని కొనుగోలు కేంద్రాలలో రైతులకు ట్రక్ షీట్లు ఇవ్వడం తప్పనిసరి చేయాలని, దీనిపై జిల్లా యంత్రాంగం పర్యవేక్షణ పెంచాలని ఆదేశించారు.జిల్లాలో 90 శాతం మక్కలు కొనుగోలు పూర్తిఅయ్యిందనితెలిపారు.చిట్యాల మండలం తిరుమలాపూర్ లో మక్కలు రవాణా చేసేందుకు వెంటనే వాహనాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.వర్షాలు వస్తే రైతులు ఇబ్బందులు పడతారని కొనుగోలు వేగవంతం చేయాలని సూచించారు.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ క్షేత్రస్థాయి తనిఖీల్లో కాంటా పూర్తికాగానే రైతులకు ట్రక్ షీట్లు ఇవ్వాలని ఇప్పటికే ఆదేశాలు ఇచ్చినప్పటికీ అమలు కావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మళ్ళీ ఇలాంటి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.రైస్ మిల్లుల్లో ధాన్యం దిగుమతి ప్రక్రియ వేగవంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి కిరణ్ కుమార్, డీఎం రాములు, సహకార అధికారి వాలియా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

పనిపనిభారంఎక్కువ - వేతనాలు తక్కువ

- ఐకెపి వివోల డిమాండ్స్ పరిష్కరించాలి
- తహసిల్దార్ కి వినతి పత్రం అందజేసిన మండల ఐకెపి వివోలు

విజేత తాండూరు : ఐకెపి వివోల డిమాండ్స్ పరిష్కరించాలని మంగళవారం తాండూరు నియోజకవర్గం లోని బషీరాబాద్ మండలం తహశీల్దార్ కి వారి సమస్యలపై వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా బషీరాబాద్ మండల గ్రామ పంచాయతీ వివోలు సమైక్య భవనం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఐకెపి వివో లు రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు ఈనెల 18వ తారీకు నుండి తమ హక్కుల సాధనకై ఐకెపి వివోలు అందరు పాల్గొనాలని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న ఐకెపి వివోలు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారు అని తెలిపారు. తక్కువ వేతనాలతో కుటుంబాలను పోషించడం కష్టంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు పెండింగ్లో ఉన్న వేతనాలను వెంటనే విడుదల చేయాలి ఉద్యోగ భద్రత కల్పించాలి ప్రభుత్వ ఉద్యోగులుగా మాదిరిగా అన్ని సంక్షేమ పథకాల అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే పని చేసే భారం పెరుగుతున్నప్పటికీ తగిన గుర్తింపు లేదని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి తమ నాణ్యమైన డిమాండ్స్ను పరిష్కరించాలని కోరారు. ఈ సమస్య పరిష్కారం కాకపోతే ఆందోళన మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన వివోలు సంఘం సభ్యులు సాయిలు, వెంకటేష్, బుగ్గోజి,నర్సింలు,రేణుక,కవిత, వివిధ గ్రామాలకు చెందిన వివోలు తదితరులు పాల్గొన్నారు.

హోటళ్లు, లాడ్జీల యాజమాన్యాలు అలర్ట్‌గా ఉండాలి

- నకిలీ గుర్తింపు కార్డులతో తిరుగుతున్న అంతర్రాష్ట్ర దంతచోర (దోపిడీ) ముఠాలు.
- రూమ్ ఇచ్చే ముందు క్షుణ్ణంగా తనిఖీ చేయకుంటే చట్టపరమైన చర్యలు తప్పవు.
- కరీంనగర్‌లో విస్తృతంగా కొనసాగుతున్న 'నాకా బందీ', 'కార్డన్ అండ్ సెర్చ్' ఆపరేషన్లు.
- ఏసీపీ స్థాయి అధికారితో పోలీసు ప్రత్యేక టీము ఏర్పాటు. లాడ్జి మరియు హోటల్స్ భద్రత ప్రమాణాలపై తనిఖీల చేసి పలు సూచనలు చేయనున్న పోలీసులు కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం

విజేత, కరీంనగర్ : కరీంనగర్ నగరంలో ఇటీవల పీఎంజే జ్యువెలరీలో జరిగిన భారీ దోపిడీ ఉదంతాన్ని పురస్కరించుకుని కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని హోటళ్లు, లాడ్జీల యజమానులు, నిర్వాహకులతో కరీంనగర్ కమీషనరేట్ కేంద్రంలోని అస్త్ర కన్వెన్షన్ హాలునందు పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ప్రత్యేక అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ఆయుధాలతో కూడిన ఓ అంతర్రాష్ట్ర దొంగల ముఠా నకిలీ ఆధార్ కార్డులు తప్పుడు ఫోన్ నంబర్లు తప్పుడు చిరునామాలు ఇచ్చి నగరంలోని పలు హోటళ్లలో దాదాపు రెండు నెలల పాటు బస చేసి, నిఘా (రెక్కి) నిర్వహించినట్లు పోలీసుల విచారణలో తేలిందన్నారు. ఈ నేపథ్యంలో శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజల భద్రతే ధ్యేయంగా పోలీస్ కమిషనరేట్ వ్యాప్తంగా కఠినమైన మార్గదర్శకాలను జారీ చేస్తున్నామని తెలిపారు.

హోటళ్లు, లాడ్జీలకు ముఖ్య సూచనలు

ఖచ్చితమైన గుర్తింపు నిరూపణ హోటల్ లేదా లాడ్జీలలో రూములు కేటాయించే ముందు ప్రభుత్వ గుర్తింపు కార్డులను క్షుణ్ణంగా పరిశీలించాలి. కేవలం ఆధార్ కార్డులను గుడ్డిగా నమ్మకుండా అందులోని ఫోటో వయస్సు చిరునామా అసలైనవా కాదా అని సరి చూసుకోవాలి అవసరమైతే అదనపు గుర్తింపు కార్డులను అడగాలన్నారు యాక్టివ్ మొబైల్ నంబర్ వెరిఫికేషన్ కస్టమర్లు ఇచ్చే మొబైల్ నంబర్ పనిచేస్తుందో లేదో క్రాస్-చెక్ చేసుకోవాలి. అది సదరు వ్యక్తి పేరు మీద ఉందో లేదో నిర్ధారించుకోవాలి. విదేశీయులు వస్తే నిబంధనల ప్రకారం తక్షణమే సమాచారం అందించాలి.సీసీటీవీ నిఘా రికార్డుల నిర్వహణ ప్రతి హోటల్‌లో హై-రెజల్యూషన్ సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలి కనీసం 90 రోజుల ఫుటేజీని భద్రపరచాలి. గెస్ట్ రిజిస్టర్ ఐడీ ప్రూఫ్స్ వాహనాల వివరాలు, చెక్-ఇన్/చెక్-అవుట్ సమయాలను డిజిటల్ రూపంలో ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలి. అనుమానాస్పద కదలికలపై నిఘా లగేజీ లేకుండా రూమ్ తీసుకునే వారు ఆయుధాలు లేదా అనుమానాస్పద బ్యాగులతో వచ్చేవారు, సీసీ కెమెరాల ముందుకు రాకుండా తప్పించుకునే వారిపై ప్రత్యేక నిఘా ఉంచాలి. భారీ నగదు లావాదేవీలు చేసే వారి వివరాలను వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌కు చేరవేయాలిచట్టపరమైన చర్యలు నిబంధనలు ఉల్లంఘించి నిందితులకు ఆశ్రయం కల్పించినా లేదా పోలీసుల తనిఖీలకు సహకరించకపోయినా సదరు హోటల్ యాజమాన్యాలపై క్రిమినల్ చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది నగరంలో ముమ్మరంగా తనిఖీలు నిఘా ఆపరేషన్లుఅంతర్రాష్ట్ర నేరగాళ్ల కదలికలను అణచివేయడానికి కరీంనగర్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విస్తృత నిఘా మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు.సరిహద్దులు వ్యూహాత్మక ప్రాంతాల్లో నాకా బందీ నగరంలోని ప్రధాన కూడళ్లు అంతర్రాష్ట్ర సరిహద్దుల వద్ద పగలు రాత్రి తేడా లేకుండా 'నాకా బందీ' (వాహనాల తనిఖీ) నిర్వహిస్తున్నారు. నకిలీ నంబర్ ప్లేట్లు, అద్దె వాహనాలు, తప్పుడు పత్రాలతో తిరిగే వారిని నిశితంగా పరిశీలిస్తున్నారు.కార్డన్ అండ్ సెర్చ్ సమస్యాత్మక ప్రాంతాలు శివారు కాలనీలలో పోలీసులు ముమ్మరంగా తనిఖీలు చేపడుతున్నారు కొత్తగా అద్దెకు దిగిన వారు అనుమానాస్పద వ్యక్తులు మరియు పాత నేరస్థుల ఇళ్లలో తనిఖీలు చేస్తున్నామన్నారుబహిరంగ ప్రదేశాల్లో తనిఖీలు రైల్వే స్టేషన్లు బస్టాండ్లు మార్కెట్ ప్రాంతాలు జ్యువెలరీ షాపులు ఫైనాన్స్ సంస్థల వద్ద బ్లూ కోల్ట్స్ టాస్క్‌ఫోర్స్ మరియు ప్రత్యేక పోలీస్ బలగాలతో నిరంతర పెట్రోలింగ్ పెంచడం జరిగిందన్నారు.

ప్రజలకు విజ్ఞప్తి

మీ ప్రాంతంలో ఎవరైనా కొత్త వ్యక్తులు అనుమానాస్పదంగా తిరుగుతున్నా, హఠాత్తుగా ఇళ్లు అద్దెకు తీసుకుని వింతగా ప్రవర్తిస్తున్నా, అనాథగా వాహనాలు వదిలేసి వెళ్లినా వెంటనే డయల్ 100 లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాల్సిందిగా కోరుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో టౌన్ ఏసీపీ వెంకటస్వామి ఇన్స్పెక్టర్లు రాంచందర్ రావు సృజన్ రెడ్డి తిరుమల్ స్థానిక హోటల్స్ మరియు లాడ్జిల యజమానులు పాల్గొన్నారు.

పీఎంయు జువెలరీలో దోపిడీ ఘటన విజయలక్ష్మి లాడ్జ్ సీజ్

విజేత కరీంనగర్ ప్రతినిధి : జగిత్యాల జిల్లా ధర్మపురిలోని విజయలక్ష్మి లాడ్జిని మున్సిపల్ అధికారులు సీజ్ చేశారు కరీంనగర్ పీఎంయు జ్యువెలరీ దోపిడీకి ముందు నిందితులు ఈ లాడ్జిలోనే రెండు రోజులు మకాం వేశారు. దొంగల ఫోటోలు చూసిన సమాచారం ఇవ్వని లాడ్జి యజమానిపై ఆగ్రహం వ్యక్తం చేశారు సమాచారం ఇచ్చి ఉంటే దర్యాప్తు వేగవంతం అయ్యేదని భావిస్తున్నారు అనుమతి లేదని లాడ్జిని సీజ్ చేసినట్లు అధికారులు తెలిపారు.

10వ తరగతిలో ప్రతిభ చూపిన విద్యార్థులకు సన్మాన కార్యక్రమం

విజేత, ఇల్లంతకుంట : అలయన్స్ క్లబ్ ఇల్లంతకుంట ఆధ్వర్యంలో బుధవారం, తేదీ 20 మే2026న మండల కేంద్రంలోని జలపతి రెడ్డి ఫంక్షన్ హాల్‌లో పదో తరగతి టాపర్ల సన్మాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు క్లబ్ అధ్యక్షుడు బండారి నర్సయ్య తెలిపారు. మండలంలోని అన్ని పాఠశాలల్లో పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులను ఈ కార్యక్రమంలో ఘనంగా సన్మానించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. మండలంలోని టాపర్లందరూ బుధవారం సాయంత్రం 7 గంటలకు హాజరుకావాలని కోరారు.ఈ సన్మాన కార్యక్రమానికి అలయన్స్ ఇంటర్నేషనల్ మెంబర్, అలయన్స్ ట్రస్టు చైర్మన్ డా. ఎలగందుల శ్రీనివాస్, అలయన్స్ జిల్లా గవర్నర్ కున్జెర్ల మహేష్ హాజరై విద్యార్థులను సన్మానిస్తారని తెలిపారు. విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఒక ప్రకటనలో తెలిపారు.

కేజీబీవీ చొప్పదండి విద్యార్థినికి ప్రతిభా పురస్కారం

- పిఆర్టియు టీచర్ యూనియన్ ఆధ్వర్యంలో సన్మానం
- టాపర్ బి.సాయి ప్రసన్నతో పాటు ఎస్ ఓ భార్గవికి కూడా పురస్కారం

విజేత, చొప్పదండి : చొప్పదండి మండల కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం (కేజీబీవీ),చొప్పదండి విద్యార్థిని బి. సాయి ప్రసన్న పదవ తరగతిలో అత్యధికమార్కులతో టాపర్‌గా నిలిచి ప్రతిభా పురస్కారం అందుకుంది. పీఆర్టీయూ టీచర్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఈ పురస్కారాన్ని ప్రదానం చేశారు.చొప్పదండి కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్, ప్రధానోపాధ్యాయురాలు భార్గవి కి కూడా పీఆర్టీయూ యూనియన్ ప్రతిభా పురస్కారం అందించింది. పాఠశాలలో విద్యా ప్రమాణాలు పెంచడంలో, విద్యార్థినులను ఉన్నతంగా తీర్చిదిద్దడంలో ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయుల సమిష్టి కృషిని గుర్తిస్తూ సన్మానం చేశారు.బి. సాయి ప్రసన్న అత్యుత్తమ మార్కులతో కేజీబీవీ చొప్పదండిలో టాపర్‌గా నిలిచింది.ఆమె ప్రతిభకు గుర్తింపుగా పీఆర్టీయూ యూనియన్ ప్రతిభా పురస్కారం, ప్రశంసా పత్రం అందజేసారు.

ఘనంగా చౌడాలమ్మ దేవి విగ్రహ ప్రతిష్టాపన

విజేత ఇల్లంతకుంట : మండలంలోని పెద్ద లింగాపూర్ గ్రామంలోని చౌడాలమ్మ ఆలయ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని శ్రీకృష్ణ యాదవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.. ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కేతిరెడ్డి నవీన్ రెడ్డి పాల్గొని అమ్మవారి ఆశీర్వచనం పొందారు. ఆలయ నిర్మాణంలో భాగంగా రూపాయలు 84 వేల విలువగల గ్రానైట్ మార్బుల్స్ నవీన్ రెడ్డి శ్రీకృష్ణ యాదవ సంఘం సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణ యాదవ సంఘం సభ్యులు కేతిరెడ్డి స్వప్న నవీన్ రెడ్డి శాలువాతో సత్కరించి సన్మానించారు. చౌడాలమ్మ దయతో పంట పొలాల సుభిక్షంగా పండాలని, రైతులు, ప్రజలందరూ, సుఖశాంతులతో ఉండాలని అమ్మవారిని కోరినట్టు నవీన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

విజేత
కరీంనగర్
కరీంనగర్ , పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల

సదిశ స్వచ్ఛంద సంస్థ 34 మందికి ఇంటర్ ఉచిత విద్య

విజేత, కరీంనగర్ : కరీంనగర్ జిల్లా చొప్పదండిలో సదిశ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో 10వ తరగతిలో గణితంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 34 మంది విద్యార్థులను ఎంపిక చేసి వారికి ఇంటర్మీడియట్ రెండు సంవత్సరాల పాటు ఉచిత విద్య హాస్టల్ వసతి కల్పించనున్నట్లు సంస్థ నిర్వాహకులు దేవ నవీన్ రెడ్డి గజ్జల ప్రవీణ్ తెలిపారు ఈ కార్యక్రమంలో చైర్మన్ ముద్దసాని రమేష్ రెడ్డి ప్రిన్సిపాల్ జగన్మోహన్ రెడ్డి శ్రీనివాస్ తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు

నేడు మెడికల్ షాపుల బంద్

విజేత, కరీంనగర్ : ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో నేడు మెడికల్ షాపులు మూత పడనున్నాయి. ఆన్లైన్ మందుల విక్రయాలకు కేంద్రం తీసుకొచ్చిన జిఎస్ఆర్ 817 విధానం కార్పొరేట్ కంపెనీల డిస్కౌంట్ పాలసీలు మార్కెట్లో నాసిరకం మందుల పెరుగుదలపై నిరసనగా ఈ బందుకు పిలుపునిచ్చారు ఏఐఓసిడి ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నారు. అత్యవసర మందుల కోసం ప్రజలు ముందస్తుగా ఏర్పాటు చేసుకోవాలని వ్యాపార సంఘాలు సూచించాయి.

నారి శక్తి వందన్ చట్టం వెంటనే అమలు చేయాలి సత్య ప్రసన్న

విజేత, కరీంనగర్ ప్రతినిధి :
కర్ర సత్య ప్రసన్న రెడ్డి ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా మహిళా కాంగ్రెస్ నేతలు పెట్రోల్ డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ నిరసన ర్యాలీ నిర్వహించారు కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి కరీంనగర్ డైరీ పెట్రోల్ బంక్ వరకు ర్యాలీగా వెళ్లి నిరసన తెలిపారు అనంతరం జరిగిన సమీక్షలో పార్లమెంటులో ఆమోదించిన వారి శక్తి ఆదునీయం 2023 తక్షణం అమలు చేయాలని 3 3శాతం మహిళా రిజర్వేషన్లు ఎస్సీ ఎస్టీ మహిళలతోపాటు ఓబీసీ మహిళలను మహిళలకు కూడా సబ్కోట కల్పించాలని సత్య ప్రసన్న డిమాండ్ చేశారు

కరీంనగర్లో కుంగుపు యూనిటీ రాష్ట్ర కార్యవర్గం ఎన్నిక

విజేత కరీంనగర్ ప్రతినిధి : కరీంనగర్ ఆల్ స్టైల్స్ కుంగ్ ఫు యూనిట్ ఆఫ్ తెలంగాణ సంస్థ కరీంనగర్ యూనిట్ ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యవర్గ ఎన్నిక నిర్వహించారు ఈ ఎన్నికల్లో రాష్ట్ర కమిటీకి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు అభివృద్ధి యువతలో క్రమశిక్షణ ఆత్మ రక్షణ నైపుణ్యాల పెంపొందించేందుకు సంస్థ కృషి చేస్తుందని నూతన కార్యవర్గ సభ్యులు తెలిపారు

విజేత
ఖమ్మం
ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

విజేత తల్లాడ: ఖమ్మం జిల్లా తల్లాడ మండల పరిధిలోని మంగాపురం క్రాస్ రోడ్డు వద్ద సోమవారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందాడు. తల్లాడ మండలం రెడ్డిగూడెం గ్రామానికి చెందిన తంబళ్ల రాము తన ద్విచక్ర వాహనంపై వైరా నుంచి రెడ్డిగూడెం గ్రామానికి వస్తూ మంగాపురం క్రాస్ రోడ్డు వద్ద పాల లారీనీ ఢీ కొట్టి సంఘటన స్థలంలోనే మరణించాడు. పాల లారీ వేగంగా పాలకేంద్రంలోకి మలుపు తిప్పుతున్న తరుణంలో రాము తన ద్విచక్ర వాహనంపై వచ్చి లారీని ఢీకొట్టగా తను మరణించాడు అని ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం కేసు నమోదు చేసిన ఎస్ఐ సంఘటన స్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరించి మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతునికి భార్య ఇద్దరు కుమారులతో జీవనం సాగిస్తున్న తరుణంలో రాము మృతి కుటుంబ సభ్యులకు,గ్రామ ప్రజలకు త్రీవ విషాదాన్ని మిగిల్చింది.

పెన్షన్ దారులు, ఆధార్ తో పేర్లు నమోదుచేసుకోవాలి

- తల్లాడ పంచాయతి కార్యదర్శి హరికృష్ణ

విజేత తల్లాడ : తల్లాడ మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోనిఆసరా, వికలాంగుల, పెన్షన్ లబ్ధిదారులు, ఆధార్ కార్డు తీసుకుని, తల్లాడ గ్రామపంచాయతీ కార్యాలయంలో నమోదు చేయించుకోవాలని,ఈవో ఆర్ శ్రీ హరికృష్ణ సూచించారు, ప్రభుత్వ పెన్షన్లు పొందేవారు తమ ఆధార్ కార్డులు తీసుకొని, గ్రామపంచాయతీ కార్యాలయంలో తమ పేర్లు నమోదు చేయించుకోవాలని, ఈ ప్రక్రియ ఈ నెల 15 నుండి, జూన్ నెల 5 వరకు నిర్వహిస్తామన్నారు, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఎవరైతే గ్రామ పంచాయతీ కార్యాలయానికి రాలేని వారు తమకు సమాచారం అందిస్తే ఇంటి వద్దకే వచ్చి నిర్ధారణ చేసుకుంటామన్నారు, ఆధార్ కార్డ్ వెరిఫికేషన్ చేయించుకోని వారి పెన్షన్లు నిలిపివేయబడతాయన్నారు.ఇట్టి విషయాన్ని గమనించి పెన్షన్ దారులు సహకరించాలని కోరారు.

దండుమైలారంలో జరుగుతున్న పీడర్ ఛానల్ పనులను డిఆర్డిఓ శ్రీలత

విజేత, ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నం మండలం దండుమైలారం గ్రామంలో జరుగుతున్న పీడర్ ఛానల్ పనులను డిఆర్డిఓ శ్రీలత, ఎంపీడీఓ ప్రమీల నాయక్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కూలీల కూలీలతో మాట్లాడుతూ...పని ప్రదేశానికి ఐదు గంటలు 6 గంటల వరకు వచ్చి 10 గంటల వరకు పనులు పూర్తి చేసుకోవాలని సూచించారు. ఎండలు బాగా ఉన్న కారణంగా ఈ వెసులుబాటు కలిపిస్తున్నట్టు కూలీలకు తెలిపారు. పని ప్రదేశంలో మంచినీరు, నీడ సౌకర్యాలు కల్పించాలని సూచించారు. అదేవిధంగా ధాన్యం కొనుగోలు సెంటర్ పరిశీలించి అక్కడ గ్రామ సర్పంచ్ వ్యవసాయ దారులతో మాట్లాడి త్వరితగతిన ధాన్యం మొత్తం కూడా ట్రాన్స్పోర్ట్ అయ్యే విధంగా తగు చర్యలు తీసుకోవాలని ఏపిఎంని ఆదేశించడం ఆదేశించారు. గ్రామంలో నర్సరీని సందర్శించి వనమహోత్సవంకు కావలసిన సైట్లు అన్ని గుర్తించి గ్రామంలో పచ్చదనం నింపాలని గ్రామ సర్పంచ్ నరేష్ కి సూచించారు.

అమరజీవి పుచ్చలపల్లి సుందరయ్య జీవితం ఎందరికో ఆదర్శం

సత్తుపల్లి లో ఘనంగా సుందరయ్య 41వ వర్ధంతి వేడుకలు

విజేత, సత్తుపల్లి : సత్తుపల్లి పట్టణంలోని రావి వీరవెంకయ్య భవనంలో సీపీఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో అమరజీవి పుచ్చలపల్లి సుందరయ్య 41వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సీపీఎం టౌన్ కమిటీ సభ్యుడు మోరంపూడి వెంకట్రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సుందరయ్య చిత్రపటానికి సీపీఎం డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు మోరంపూడి పాండురంగారావు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా జరిగిన సభలో వారు మాట్లాడుతూ, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, స్వాతంత్ర్య సమరయోధుడు, కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాతగా సుందరయ్య చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. దక్షిణ భారతదేశంలో కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణంలో ఆయన కీలక పాత్ర పోషించారని, కుల వివక్ష, అంటరానితనానికి వ్యతిరేకంగా నిరంతరం పోరాడిన మహనీయుడని కొనియాడారు.సుందరయ్య అసలు పేరు సుందర్ రామిరెడ్డి అయినప్పటికీ, కుల సూచికను నిరసిస్తూ తన పేరులోని "రెడ్డి" అనే పదాన్ని తొలగించుకున్నారని గుర్తు చేశారు. సమాజంలో సమానత్వం నెలకొల్పేందుకు, అసమానతలు లేని వ్యవస్థ కోసం ఆయన జీవితాంతం కృషి చేశారని తెలిపారు. ఆయన జీవితం కేవలం కమ్యూనిస్టులకు మాత్రమే కాకుండా అన్ని వర్గాల ప్రజలకు ఆదర్శప్రాయమని అన్నారు.ప్రపంచీకరణ, ఆర్థిక వలసవాదం, బహుళజాతి సంస్థల ఆధిపత్యం పెరుగుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో సుందరయ్యలాంటి నాయకుల ఆలోచనలు మరింత అవసరమని పేర్కొన్నారు. రైతుల భూముల పరిరక్షణ, కార్మిక హక్కుల సాధన, సామాజిక న్యాయం కోసం ఆయన చూపిన మార్గం నేటి తరాలకు స్ఫూర్తిదాయకమని చెప్పారు. సత్యం, త్యాగం, ప్రజాసేవకు ప్రతీకగా నిలిచిన సుందరయ్య జీవితాన్ని యువత అధ్యయనం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీపీఎం సత్తుపల్లి పట్టణ కార్యదర్శి కోలి కపోగు సర్వేశ్వరరావు, చావా రమేష్, ఓలేటి శ్రీహరి, రాము, రత్నకుమారి, పుష్పవతి, భాస్కర్, వెంకటేశ్వరరావు, లక్ష్మణ్ ప్రసాద్, రఫీ, వలి, సైదా ఖాదర్, మీరాజ్, భాషా, బాబు, జిలాని, బడే తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పెంచిన పెట్రోల్, డీజిల్ రేట్లను వెంటనే తగ్గించాలి!"

- **మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి గోకినపల్లి ప్రభాకర్**
- **సిపిఐ ఎంఎల్ మాస్ లైన్, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో దిష్టిబొమ్మ దగ్ధం**

విజేత, ములకలపల్లి : పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించాలని ములకలపల్లి మండలంలో చలమన్ నగర్ గ్రామం లో కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మ దగ్ధం చేసి నిరసన తెలియజేసిన సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకులు.ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి గోకినపల్లి ప్రభాకర్ మాట్లాడుతూ.కేంద్రంలో బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం 5 రాష్ట్రాల ఎన్నికల తర్వాత పెట్రోల్,డీజిల్ ధరలు గత వారం రోజుల నుండి సామాన్యుడు ఉదయం నిద్రలేచే సరికి భారీగా పెట్రోల్,డీజిల్ పై 3,4 రూపాయలు పెంచుతూ అమల్లోకి తెచ్చి వాహనదారులకు భారీ షాక్ ఇచ్చి,ఆయిల్ కంపెనీలు పశ్చిమాసియా యుద్ధం సంక్షోభం నేపథ్యం.హార్మోజ్ జల సంధి మూసివేత కారణాలు చెబుతున్నప్పటికీ 2014 లో బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలో కి వచ్చేనాటికి లీటరు పెట్రోలు 70 రూపాయలు ఉండగా.2026 నాటికి 114 రూపాయలకు డీజిల్ 60 రూపాయలు ఉండగా 98 రూపాయలకు పెంచి ఈ 12 సంవత్సరాల కాలంలో 25.30 కోట్ల రూపాయలు భారత దేశ ప్రజలపై భారం వేసింది.145 కోట్ల ప్రజలపై వ్యవసాయ రంగం,రవాణా,తదితర రంగాలపై ఆర్థిక భారం మోపి నిత్యావసర ధరలు మరింత పెరగడానికి దోహదం చేసి సామాన్యుడి జీవితం ఖరీదుగా మారిన పరిస్థితి.యుద్ధం రాక మునుపు అమెరికా దేశ అధ్యక్షుడు ట్రంప్.రష్యా వద్ద ముడిచమురు కొనవద్దని నిర్బంధ ఆంక్షలు వేసి,దేశ సార్వభౌమాధికారానికి భంగం కలిగేటట్లు వ్యవహరించిన ట్రంప్ పై..మోడీ మౌనం దేనికి సంకేతాలు అర్థం చేసుకోవాలి.ట్రంప్ నిర్బంధ ఆదేశాలతో చమురు దిగుమతి వలన భారత దేశ ఆర్థిక వ్యవస్థను సంక్షోభంలోకి నెట్టి..ప్రజలపై మరింత ఆర్థిక భారం మోపి..రానున్న కాలంలో పాకిస్తాన్ లాంటి ఆర్థిక పరిస్థితి రావచ్చని నిపుణులు సూచిస్తున్నారు.దీని వలన నిత్యావసర ధరలు మరింత పెరగడానికి దోహదపడతాయి.నరేంద్ర మోడీ వేసిన పన్నుల భారాన్ని రద్దు చేయాలని,ప్రజలంతా వ్యతిరేకించాలని,పెంచిన పెట్రోల్,డీజిల్ ధరలను తగ్గించాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.లేనిపక్షంలో ఉద్యమాలను ఉధ్రుక్తం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అమర్లపూడి రాము,నూపా భాస్కర్, కల్లన్న,కల్లూరి కిషోర్,తోడెం దుర్గా,పోతుగంటి లక్ష్మణ్,సంయుక్త మండల కార్యదర్శి కోర్సా రామకృష్ణ,అశ్వారావుపేట మండల కార్యదర్శి వాసం బుచ్చిరాజు,దమ్మపేట మండల కార్యదర్శి కురసం ముత్యాలరావు,డివిజన్ నాయకులు కల్లూరి పద్మ,గోనెల రమేష్ నాయకులు కొప్పుల మోహనరావు,బండారు రామారావు పి వై ఎల్ నాయకులు సవల్ల శివ,నరేందర్,గడ్డం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

మొక్కజొన్నల కొనుగోళ్లలో అక్రమాలు.. రైతుల ఆందోళన

- **ట్రక్ షీట్లు ఉన్నా పట్టించుకోని అధికారులు — అధికార పార్టీ పైరవీలతో వెనుక వచ్చిన వారి పంట దిగుమతి ఆరోపణలు**
- **సీపీఎం నేత మల్లూరు చంద్రశేఖర్ జోక్యంతో తాత్కాలిక పరిష్కారం**

విజేత,సత్తుపల్లి : ఖమ్మం జిల్లా వేంసూరు మండలంలోని కల్లూరుగూడెం గ్రామంలో ప్రభుత్వ గోదాం వద్ద మొక్కజొన్నల కొనుగోళ్లలో అవకతవకలు జరుగుతున్నాయంటూ మంగళవారం రైతులు ఆందోళనకు దిగారు. ట్రక్ షీట్లు ఉన్నప్పటికీ తమ వంతు ప్రకారం పంటను దిగుమతి చేయకుండా, అధికార పార్టీ నాయకుల పైరవీలతో వెనుక వచ్చిన రైతుల మొక్కజొన్నలను ముందుగా కొనుగోలు చేస్తున్నారని రైతులు ఆరోపించారు.శుక్రవారం నుంచి లారీలు, ట్రాక్టర్ల ద్వారా గోదాం వద్దకు పంటను తీసుకొచ్చినప్పటికీ కొనుగోలు ప్రక్రియ ఆలస్యం కావడంతో వాహన యజమానులకు కిరాయికన్నా వెయిటింగ్ ఛార్జీలు ఎక్కువగా చెల్లించాల్సి వస్తోందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో గోదాం వద్ద వివిధ గ్రామాలకు చెందిన రైతులు నిరసన వ్యక్తం చేస్తూ అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు.విషయం తెలుసుకున్న వేంసూరు మండల సీపీఎం నాయకుడు మల్లూరు చంద్రశేఖర్ సంఘటనా స్థలానికి చేరుకుని రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అక్కడ ఉన్న అధికారిని వివరణ కోరగా ఆయన ఇచ్చిన సమాధానాలు పొంతన లేకుండా ఉండటంతో మల్లూరు చంద్రశేఖర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.అనంతరం తహశీల్దార్ జె. మాణికరావుకు ఫోన్ ద్వారా పరిస్థితిని వివరించారు. స్పందించిన తహశీల్దార్ సంబంధిత అధికారితో చర్చించి, ట్రక్ షీట్ల క్రమాన్ని అనుసరించి మొక్కజొన్నల కొనుగోలు చేపట్టాలని ఆదేశించారు. అలాగే గోదాం సామర్థ్యం పూర్తయితే జిల్లా అధికారులతో మాట్లాడి తదుపరి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.తహశీల్దార్ జోక్యంతో కొనుగోళ్లను వరుస ప్రకారం నిర్వహించేందుకు అధికారులు అంగీకరించడంతో రైతుల సమస్యకు తాత్కాలిక పరిష్కారం లభించింది. అయితే భవిష్యత్తులో ఇటువంటి పరిస్థితులు పునరావృతం కాకుండా పారదర్శకంగా కొనుగోళ్లు నిర్వహించాలని రైతులు డిమాండ్ చేశారు.

సదాశివపేటలో ఘనంగా హెచ్.పి.వి ఆరోగ్య అవగాహన శిబిరం

- పాల్గొన్న మున్సిపల్ చైర్పర్సన్ అంజమ్మ, 13వ వార్డ్ కౌన్సిలర్ విశాలి నాగరాజు గౌడ్

విజేత, సంగారెడ్డి ప్రతినిధి : సదాశివపేట పట్టణంలో ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక అవగాహన కల్పించే దిశగా మరో ముందడుగు పడింది. పట్టణం లోని పాత ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించిన హెచ్ పి వి ఆరోగ్య శిబిరం అత్యంత విజయవంతంగా ముగిసింది. మహిళల్లో వచ్చే గర్భాశయ క్యాన్సర్ నివారణకు దోహదపడే ఈ హెచ్ పి వి వ్యాక్సిన్ మరియు ఆరోగ్య పరీక్షలపై ప్రజలకు ఈ శిబిరం ద్వారా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్పర్సన్ అంజమ్మ , అలాగే 13వ వార్డు కౌన్సిలర్ ఎర్ర విశాలి నాగరాజ్ గౌడ్ హాజరయ్యారు. ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన వైద్య సేవలను, శిబిరం జరుగుతున్న తీరును వారు స్వయంగా పరిశీలించారు. రోగులకు అందుతున్న సేవలపై వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ అంజమ్మ మాట్లాడుతూ... మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ప్రభుత్వం మరియు స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసే ఇటువంటి ఉచిత ఆరోగ్య శిబిరాలను సదాశివపేట ప్రజలు, ముఖ్యంగా మహిళలు పెద్ద ఎత్తున సద్వినియోగం చేసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు.వార్డు కౌన్సిలర్ ఎర్ర విశాలి నాగరాజ్ గౌడ్ మాట్లాడుతూ... 13వ వార్డుతో పాటు పట్టణంలోని ప్రజ లందరికీ మెరుగైన వైద్య సేవలు అందేలా నిరంతరం కృషి చేస్తామని, ఇలాంటి అవగాహన శిబిరాలు మరిన్ని నిర్వహించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

ఐరన్ ధరల పెరుగుదలతో సెంట్రింగ్ కార్మికుల ఆందోళన

- **నేటి నుంచి పనులు బంద్‌కు పిలుపు**
- **మర్కూక్ మండల కేంద్రంలో ర్యాలీ, దీక్ష, వంటావార్పు**

విజేత గజ్వేల్ : సిద్దిపేట జిల్లా మర్కూక్ మండల సెంట్రింగ్ యూనియన్ సభ్యులు మంగళవారం మండల కేంద్రంలో సెంట్రింగ్ కార్మికులు ఎదు ర్కొంటున్న సమస్యలపై భారీ ర్యాలీ నిర్వహించారు. ఇటీవల ఐరన్ ధరలు విపరీతంగా పెరగడంతో సెంట్రింగ్ పనులు కొనసాగించడం కార్మికు లకు భారంగా మారిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పెరిగిన ధరలకు అనుగుణంగా సెంట్రింగ్ కార్మికుల రేట్లు కూడా పెంచాలని డిమాండ్ చేశారు. అప్పటి వరకు సెంట్రింగ్ పనులను బంద్ చేస్తామని యూనియన్ నాయకులు ప్రకటించారు.ఈ సందర్భంగా కార్మికుల సమ స్యలను ప్రభుత్వం, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు మండల కేంద్రంలో ఒకరోజు దీక్షతో పాటు వంటావార్పు కార్యక్రమం నిర్వహించారు. నేటి నుండి సెంట్రింగ్ పనులు నిలిపివేస్తున్నట్లు తెలిపారు. ఈ బంద్‌కు కాంట్రాక్టర్లు, తాపీ కార్మికులు, ఇంటి యజమా నులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. తాపీ కార్మికుల యూనియన్ కూడా ఈ సమావేశంలో సహాయ సహకారాలు అందించాలని, సహక రించాలని వారు తెలిపారు. బీఎన్ఆర్‌కేఎస్ మర్కూక్ మండల అధ్యక్షులు అంకిరెడ్డిపల్లి నరసింహులు మాట్లాడుతూ కార్మికుల జీవనోపాధిని దృష్టిలో ఉంచుకుని రేట్లు పెంచడం అత్యవసరమన్నారు. సెంట్రింగ్ యూనియన్ నాయకులు కొంతం కిషన్, ఉపాధ్యక్షులు బాబు, సలహాదా రులు నిజాముద్దీన్, ప్రధాన కార్యదర్శి మునిగడప ప్రశాంత్ మాట్లాడుతూ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్.కె మూలన్, ఎస్‌కే పాషా,బక్కల రాజు,ఆసిఫ్, ప్రమోద్ కుమార్,నాగరాజు, దశరథ, స్వామి, కనకయ్య, చంద్రం తదితర కార్మికులు పాల్గొన్నారు.

పశువుల అక్రమ రవాణాపై నిఘా

- చెక్ పోస్టులను ఆకస్మికంగా తనిఖీ చేసిన కరీంనగర్ సీపీ గౌష్ ఆలం ఐపీఎస్

- **రిజిస్టర్‌లు, సీసీ కెమెరాల పనితీరు పరిశీలన**
- **ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని సిబ్బందికి ఆదేశం**

విజేత కరీంనగర్ : రానున్న బక్రీద్ పండగను పురస్కరించుకుని పశువుల అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టేందుకు కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ వ్యాప్తంగా గట్టి నిఘా ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా కరీంనగర్ జిల్లా పోలీస్ కమిషనర్ (సీపీ) గౌష్ ఆలం ఐపీఎస్ గారు సోమవారం నాడు కమిషనరేట్ పరిధి లోని పలు పోలీస్ చెక్ పోస్టులను ఆకస్మికంగా తనిఖీ చేశారు.కరీంనగర్ రూరల్ డివిజన్ పరి ధిలోని కొత్తపల్లి మండలం చింతకుంట, గంగాధర మండలం తుర్కాసినగర్, మరియు చొప్పదండి మండలంలోని ఆర్నకొండ వద్ద ఏర్పాటు చేసిన అంతర్ జిల్లా చెక్ పోస్టులను సీపీ స్వయంగా సందర్శించి, భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు.తనిఖీల్లో భాగంగా సీపీ గౌష్ ఆలం కింది అంశాలను పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు:క్షుణ్ణంగా వాహనాల తనిఖీ: చెక్ పోస్టుల గుండా వెళ్లే ప్రతి అనుమానాస్పద వాహనాన్ని, ముఖ్యంగా రవాణా వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని అధికారులను ఆదేశించారు. చట్టవ్య తిరేకంగా పశువులను తరలిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.రికార్డుల పరిశీ లన: చెక్ పోస్టులలో నిర్వహిస్తున్న తనిఖీ రిజిస్టర్‌లను నిశితంగా పరిశీలించి, ప్రతి వాహనం వివరాలను నమోదు చేయాలని సూచించారు.సీసీ కెమెరాల నిఘా: చెక్ పోస్టుల వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరును గమనించారు. నిరంతరం నిఘా కొనసాగేలా సాంకేతికతను ఉపయోగించుకో వాలన్నారు.సిబ్బందికి వసతులు: చెక్ పోస్టుల వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బందికి కల్పించిన మౌలిక వసతులను సీపీ పరిశీలిం చారు. ఎండ తీవ్రత దృష్ట్యా సిబ్బంది జాగ్రత్తలు తీసుకోవాలని, వారికి అవసరమైన సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు.చట్టాన్ని అతిక్రమించి పశువుల అక్రమ రవాణాకు పాల్పడే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా సీపీ స్పష్టం చేశారు.ఈ తనిఖీల్లో సీపీ వెంట ట్రైనీ ఐపీఎస్ సోహం సునిల్, రూరల్ ఏసీపీ విజయకుమార్, ఇన్స్పెక్టర్ బిల్లా కోటేశ్వర్, ప్రదీప్ కుమార్, ఎస్సెలు సాంబమూర్తి,వంశీకృష్ణ, నరేష్ రెడ్డి స్థానిక పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కాకి ఈశ్వర్ గంగమ్మకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపిన మహేశ్వరం కాంగ్రెస్ నాయకులు

విజేత మహేశ్వరం : కాకి ఈశ్వర్ ముదిరాజ్ గంగమ్మ దంపతులకు 37 వ వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపిన పలువురు నాయకులు:రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్, గంగమ్మ, దంపతులకు 37 వ వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపిన మహేశ్వరం అగ్రిక ల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అల్లే బిక్షపతి, ముదిరాజ్ సంఘం మహేశ్వరం మండల అధ్యక్షులు కాకి కుమార్ ముదిరాజ్, ముదిరాజ్ సంఘం నాయకులు కాకి సత్యనారాయణ ముదిరాజ్, గదగూటి జంగయ్య ముదిరాజ్ , మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ బాబా, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త ఇందిరమ్మ కమిటీ సభ్యులు స్వర్ణగంటి సుభాష్ , ముదిరాజ్ సంఘం పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి గదగుటి మహేందర్ ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కటికల మైసయ్య ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ మహేశ్వరం నియోజకవర్గ అధ్యక్షులు గదగూటి హరికృష్ణ ముదిరాజ్, మహేశ్వరం మండల్ యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ నడికుడ రాకేష్ ముదిరాజ్, వారి కుటుంబ సభ్యులు కాకి శివరామకృష్ణ ముదిరాజ్, కాకి సాయిషా ముదిరాజ్,కాకి గౌతమ్ ముదిరాజ్, కాకి సాత్విక్ ముదిరాజ్, తదితరులు శుభాకాంక్షలు తెలిపారు

విజేత
మెదక్
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

అత్తెల్లి ప్రవీణ్ జ్యోతి దంపతుల మృతి బాధాకరం - చాగండ్ల నరేంద్రనాథ్

- **మృతుల కుటుంబానికి 5 లక్షలు అందజేసిన చాగండ్ల నరేంద్రనాథ్**
- **శోకసముద్రంగా మారిన షేర్ పల్లి గ్రామం**

విజేత గజ్వేల్ : సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం షేర్ పల్లి గ్రామానికి చెందిన ఆర్యవైశ్య నాయకుడు అత్తెల్లి ప్రవీణ్ జ్యోతి దంపతులు రోడ్డు ప్రమాదంలో మృతి చిందిన విషయం తెలు సుకున్న బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగండ్ల నరేంద్రనాథ్ మృతుల కుటుంబ సభ్యులను పరామ ర్శించి 5 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసి ప్రగాఢ సానుభూతి తెలిపారు, అత్తెల్లి ప్రవీణ్ జ్యోతి మరణం తీరని లోటు అని వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ, మంచి మనిషి అందరి మన్నన పొందిన అత్తెల్లి ప్రవీణ్ నాకు మించి ఆత్మీయుడు అని, చిన్న వయసులోనే తిరిగిరాని లోకాలకు వెళ్లడం బాధాకరం అని అన్నారు.వారితో పాటు గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ రాజమౌళి,మాజీ కౌన్సిలర్ సుభాష్ చంద్రబోస్,నాయకులు దుర్గాప్ర సాద్ తుమ్మ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు వరం

విజేత గజ్వేల్ : ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు వరం అన్నా రు. కోడూరు కరుణాకర్ రెడ్డి. మర్కూక్ మండలం ఇప్పలగూడెం గ్రామంలో గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యం చేత ఆసు పత్రిలో చికిత్స పొందిన మధు సూదన్ రెడ్డికి చికిత్స ఖర్చుల నిమిత్తం 60వేల రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్కును కోడూరు కరుణాకర్ రెడ్డి నాయకుల చేతుల మీదుగా మధు సూదన్ రెడ్డికి అందజేశారు.ఈ సందర్భంగా కరుణాకర్ రెడ్డి అంజి రెడ్డి మాట్లాడుతూ ఆపదలో ఉన్న ప్రజలకు అండగా నిలుస్తూ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందించడం అభినందనీయమని తెలిపారు.ప్రజలు ఎలాంటి అత్యవసర పరిస్థితుల్లోనైనా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వినియోగించు కోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో చంద్రారెడ్డి పోచిరెడ్డి మాధవరెడ్డి పాల్గొన్నారు.

రాంసాగర్ లో రామకోటి రామరాజుకు ఘన సన్మానం

- **రామయ్య తలంబ్రాలు అందుకున్న రాంసాగర్ భక్తులు**
- **రామయ్య తలంబ్రాలు అందుకోవడం అదృష్టమన్న భక్తులు**

విజేత గజ్వేల్ : భద్రాచల రామయ్య కల్యాణ ముత్యాల తలంబ్రాలను మంగళవారం నాడు సిద్దిపేట జిల్లా రాయ పోల్ మండలం రాం సాగర్ గ్రామంలోని రామాలయంలో శ్రీరామ కోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు భక్తులచే భజన చేయించి తలంబ్రాల పవిత్రత, వాటి విశిష్టత తెలియజేసి అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రామయ్య కళ్యానానికి రాంసాగర్ గ్రామం నుండి పెద్ద ఎత్తున గోటి తలంబ్రాలు ఓలిచి అందించారని తెలిపారు. భద్రాచలం నుండి 100కిలోల ముత్యాల తలంబ్రాలు భక్తుల కోసం తీసుకొ చ్చానన్నారు. తలంబ్రాలు అందుకోవడం ఆనందంగా ఉందని మేము భద్రాచలం వెళ్ళ లేకున్న మా గోటి తలంబ్రాలు వెళ్లాయి, ఇప్పుడు ముత్యాల తలంబ్రాలు తిరిగి ఆదుకో వడం అదృష్టంగా ఉందని రామకోటి రామరాజు కృషి, పట్టుదల గొప్పదని ఆలయ కమిటీ వారు ఘనంగా సన్మానించారు. ప్రతి సంవత్సరం ఇలాంటి అవకాశం ఇవ్వాలని భక్తులు కోరారు. ఈ కార్యక్రమంలో రామాలయ కమిటి అధ్యక్షులు ఎమిశెట్టి వేంకటేశం,సర్పంచ్ భాగన్న గారి నరేష్ గౌడ్, ఉప సర్పంచ్ పోచయ్య,నాయిని ఆదిరెడ్డి, బిక్కుమల్ల నాగేష్, పడగంటి లక్ష్మీనారాయణ,భక్తులు పాల్గొన్నారు.

విజేత
నల్గొండ
నల్గొండ, సూర్యపేట, యాదాద్రి భువనగిరి

ప్రభుత్వాసుపత్రుల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందాలి

- సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలి
- జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

విజేత, యాదాద్రి భువనగిరి : ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండి మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని జిల్లా కలెక్టర్ అన్నారు.మంగళవారం చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని తంగెడపల్లి లో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, గర్భిణీ స్త్రీలకు అందజేస్తున్న ఆరోగ్య పరీక్షలు, నిర్మాణంలో ఉన్న నూతన భవనం పనుల పురోగతిపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి రోజు ఓపీకి ఎంతమంది రోగులు వస్తున్నారని వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి సరైన చికిత్స అందేలా చూడాలని సూచించారు.ఆసుపత్రిలో నిర్వహిస్తున్న ఎన్‌సీడీ క్యాంపును కలెక్టర్ పరిశీలించారు. క్యాంపుకు వచ్చిన గర్భిణీ స్త్రీలకు నిర్వహిస్తున్న ఆరోగ్య పరీక్షలను పరిశీలించి, వారికి అందిస్తున్న సేవలపై వివరాలు తెలుసుకున్నారు. గర్భిణీల రక్తపోటు, షుగర్ తదితర పరీక్షలు క్రమం తప్పకుండా నిర్వహించాలని, అవసరమైన మందులు సమయానికి అందించాలని వైద్య అధికారులకు ఆదేశించారు.అనంతరం గర్భిణీ స్త్రీల ఆరోగ్య రికార్డులను పరిశీలించి, వారు ప్రతి నెలా రెగ్యులర్‌గా చెకప్‌కు వస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో అన్ని రకాల పరీక్షలు అందుబాటులో ఉన్నాయా, అవసరమైన మందులు సరిపడా నిల్వలో ఉన్నాయా అనే విషయాలపై ఆరా తీశారు. గర్భిణీల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, హైరిస్క్ కేసులను ముందుగానే గుర్తించి తగిన వైద్యం అందించాలని సూచించారు. పి హెచ్ సి పరిధిలో ప్రతి నెల ప్రభుత్వ ఆసుపత్రిలో ఎన్ని ప్రసవాలు జరుగుతున్నాయనీ అధికారులను అడిగి తెలుసుకున్నారు. సాధారణ ప్రసవాలను ప్రోత్సహిస్తూ, ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజలకు మరింత నమ్మకం కలిగే విధంగా సేవలు అందించాలని పేర్కొన్నారు.అనంతరం నిర్మాణంలో ఉన్న నూతన పి హెచ్ సి భవనాన్ని పరిశీలించారు. భవన నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని, పెండింగ్‌లో ఉన్న చిన్న చిన్న పనులను కూడా త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అనంతరం ఐకెపి ధాన్యం కొనుగోలు సెంటర్ ను కలెక్టర్ పరిశీలించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయాలన్నారు. ఎంత మేరకు ధాన్యం నిల్వ ఉందని, ఎంత మేర కొనుగోలు చేశారని ఆరా తీశారు. ధాన్యం కొలుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి శేఖర్ రెడ్డి జిల్లా వైద్యాధికారి మనోహర్, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రెడ్డి సంఘం మండల సమావేశాన్ని విజయవంతం చేయండి

విజేత, వలిగొండ : ఈనెల 24న ఆదివారం నిర్వహించే రెడ్డి సంఘం మండల సమావేశాన్ని విజయవంతం చేయాలని మండల అధ్యక్షుడు గూడూరు జంగారెడ్డి, ప్రధాన కార్యదర్శి జక్క సుధాకర్ రెడ్డి రెడ్డి సోదరులను కోరారు. మంగళవారం వలిగొండ మండల కేంద్రంలోని సాయి గణేష్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఈనెల 24న వలిగొండ మండల కేంద్రంలో సాయి గణేష్ ఫంక్షన్ హాల్ లో రెడ్డి సంఘం మండల సమావేశంలో భవిష్యత్తులో నిర్వహించే కార్యాచరణ గురించి చర్చించడం జరుగుతుందని సమావేశం విజయవంతంకై రెడ్డి సోదరులంతా కృషి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో కొమిరెల్లి సంజీవరెడ్డి, మెట్టు కొండల్ రెడ్డి, పైళ్ళ మల్లారెడ్డి కొలను రాంరెడ్డి, మన్నెం వెంకట్ రెడ్డి, సోలిపురం సంజీవరెడ్డి, పడమటి దామోదర్ రెడ్డి, యానాల సత్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు.

ఓ తండ్రి కథ చిత్రం థియేటర్లో ప్రదర్శన

- యువతకు కనువిప్పు కలిగించే సందేశాత్మక చిత్రం!
- క్షణికావేశ నిర్ణయాలతో కుటుంబాల్లో తీరని క్షోభ కళ్లకు కట్టినట్లు చూపించిన ఓ తండ్రి కథ చిత్రం

విజేత, దేవరకొండ : కన్నబిడ్డలను అల్లారుముద్దుగా పెంచి, వారి కలలను నిజం చేయడం కోసం తల్లిదండ్రులు పడే తపనను, నేటి యువత క్షణికావేశంలో తీసుకునే నిర్ణయాల వల్ల కుటుంబాలు ఎదుర్కొనే సమస్యలను కళ్లకు కట్టినట్లు చూపించిన సందేశాత్మక చిత్రం ఓ నాన్న కథ అని చిత్ర నిర్మాత, ప్రధాన నటుడు లెంకల సాగర్ రెడ్డి తెలిపారు. సోమవారం దేవరకొండ పట్టణంలోని స్థానిక మనోజ్ థియేటర్లో ఈ చిత్రాన్ని ప్రదర్శించారు.అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నిర్మాత సాగర్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం వస్తున్న రొటీన్ చిత్రాలకు భిన్నంగా తండ్రీకూతుళ్ల బంధం, నేటి సమాజంలో యువత ప్రవర్తన ఆధారంగా ఈ చిత్రాన్ని తెరకెక్కించినట్లు చెప్పారు. తాను గతంలో అశోక్ రెడ్డి, గులాబీమేడ, శ్రీరంగనాయక, షూటర్ వంటి చిత్రాలను నిర్మించానని, ఈ చిత్రంలో నిర్మాతగా వ్యవహరిస్తూనే తండ్రి పాత్రలో నటించానని తెలిపారు. నల్గొండ జిల్లా గుర్రంపోడు మండలం మక్కపల్లి గ్రామానికి చెందిన తనకు చిన్నతనం నుంచే నాటకాలపై, కళలపై ఉన్న ఆసక్తితో చిత్ర సీమలోకి అడుగుపెట్టానని వివరించారు. చిన్న చిత్రాలను థియేటర్లలో విడుదల చేసుకోవడానికి ప్రభుత్వం తగిన ప్రోత్సాహం అందించాలని ఆయన కోరారు. త్వరలోనే ఇంద్రపతి', టెంపర్ కృష్ణ ప్రేమిస్తే చావైనా వంటి మరికొన్ని చిత్రాలను ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు ప్రకటించారు.యువతకు కనువిప్పు కలిగించే చిత్రంఈ కార్యక్రమంలో పాల్గొన్న దేవరకొండ మున్సిపల్ చైర్‌పర్సన్ ఆలంపల్లి పున్నమి శైలజ వెంకటేశ్వర్లు ఎల్ఐసీ ఏజెంట్ గాజుల రాజేష్ మాట్లాడుతూ నేటి సమాజంలో యువత ఆలోచించకుండా

తాజ్ పూర్ లో బడిబాట కార్యక్రమం

విజేత, భువనగిరి : యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం తాజ్‌పూర్ గ్రామంలో సర్పంచ్ ర్యాకల సంతోష్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్థులను కలిసి ప్రభుత్వ పాఠశాలలలో ఉన్న సౌకర్యాలు, అర్హత కలిగిన ఉపాధ్యాయుల గురించి వివరించి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వరిగంటి కృష్ణ, వార్డు సభ్యులు పల్లెపాటి కృష్ణ, ఎస్కే గాలిబ్ యాకుబ్, బొమ్మరపు రామకృష్ణ, బొమ్మరపు లక్ష్మీ బాలరాజు, బిట్కూరు మహేష్, వరిగంటి మానస నాగరాజు, ఎస్కే హైమద్, ఉపాధ్యాయులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి క్షేత్రానికి ఈనెల 23న సీఎం రేవంత్‌రెడ్డి రాక..

- రూ. 100 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

విజేత, యాదగిరిగుట్ట : ప్రపంచ ప్రసిద్ధి గాంచిన యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దేవస్థానాన్ని సందర్శించేందుకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి ఈనెల 23వ తేదీన రానున్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి పర్యటన వివరాలను దేవస్థాన కార్యనిర్వహణాధికారి (ఈవో) భవానీశంకర్ మంగళవారం అధికారికంగా వెల్లడించారు. ఈ పర్యటనలో భాగంగా కంచికామకోటి పీఠాధిపతి జగద్గురు శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామీజీతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి పలు కీలక కార్యక్రమాల్లో పాల్గొంటారు. టెంపుల్ సిటీ పరిధిలో దాదాపు రూ.43 కోట్ల భారీ వ్యయంతో నిర్మించ తలపెట్టిన ప్రతిష్టాత్మక వేదపాఠశాల నిర్మాణ పనులకు శనివారం ఉదయం వారు సంయుక్తంగా భూమిపూజ నిర్వహించనున్నారు. దీనితో పాటు యాదద్రి కొండపైన భక్తులకు మరిన్ని మెరుగైన వసతులు కల్పించేందుకు గానూ సుమారు రూ.100 కోట్ల నిధులతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయనున్నారు. ఇందులో భాగంగా కొండపై గల బాలాలయ ప్రాంతంలో నూతనంగా నిర్మించనున్న నిత్య కల్యాణ మండపం, ఆలయ వాయువ్యదిశలోని లిఫ్టు పక్కన నుంచి భక్తులు నేరుగా తిరుమాడ వీధుల్లోకి ప్రవేశించేందుకు వీలుగా ఏర్పాటు చేయబోయే ప్రత్యేకమైన మెట్ల మార్గం పనులు ఉన్నాయి. అలాగే లక్ష్మీపుష్కరిణి సమీపంలోని శివాలయానికి వెళ్లే ప్రాంతంలో దీక్షాపరుల కోసం ప్రత్యేక మండపం, అధునాతన వసతి గృహాల నిర్మాణానికి శ్రీకారం చుట్టనున్నారు. వీటితో పాటు వైకుంఠ ద్వారం నుంచి కొండపైకి చేరుకునే శ్రీవారిమెట్ల మార్గంలో భక్తులకు ఎండ, వానల నుంచి రక్షణ కల్పించేలా ప్రత్యేకమైన టన్నెల్ ఫ్యాబ్రిక్ షెడ్డు నిర్మాణ పనులకు కూడా సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన జరగనుందని ఈవో వివరించారు.



తెగిపోయిన కుంటను పరిశీలించిన అధికారులు

విజేత, తుర్కపల్లి : తుర్కపల్లి మండలం చిన్న లక్ష్మాపురం గ్రామంలో ఇటీవల తెగిపోయిన నింగుల కుంట ను మంగళవారం డిఆర్డిఏ నాగిరెడ్డి, ఫారెస్ట్ అధికారులు పరిశీలించారు.ఇటీవల గ్రామ సర్పంచ్ కోమటిరెడ్డి సంతోష భాస్కర్ రెడ్డి గ్రామంలో నింగుల కుంట చెరువు తెగిపోవడం జరిగిందని ఫారెస్ట్, డి ఎఫ్ ఓ, ఇరిగేషన్ అధికారులకు ఫిర్యాదు చేశారు. అందులో భాగంగా ఫారెస్ట్ అధికారులు ఇరిగేషన్ శాఖ అధికారులు, ఉపాధి హామీ అధికారులు తెగిపోయిన కుంటను పరిశీలించి మరమ్మత్తులు చేయడానికి పరిశీలన చేసినట్లు తెలిపారు. ఇట్టి పనులను ఉపాధి హామీ నిధుల ద్వారా మరమ్మత్తులు చేసే విధంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లెంకల గీతారెడ్డి, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ జావేద్ హుస్సేన్, బీట్ ఆఫీసర్ శ్రీనివాస్, ఏపీవో నారాయణ, పంచాయతీ కార్యదర్శి రమాదేవి, పాల్గొన్నారు

ధాన్యం నిల్వచేయడాకి మరింత స్థలసేకరణ అవసరం..!

- అధికారులతో జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

విజేత మామడ : జిల్లాలో ధాన్యం నిల్వ చేయుటకు మరిన్ని స్థలాలు సమకూర్చుకోవాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, మొక్కజొన్న, వరి ధాన్యం కొనుగోలు, నిల్వ ప్రక్రియపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యం వెంట వెంటనే గోదాములకు తరలించాలని చెప్పారు. ముందస్తు జాగ్రత్త చర్యగా అదనంగా, ధాన్యం నిల్వ చేయడానికి అవకాశం ఉన్న ప్రదేశాలు సమకూర్చుకోవాలన్నారు. ఇతర జిల్లాల్లో గోదాములు అందుబాటులో ఉంటే, ఆ ప్రదేశాలు గుర్తించి ధాన్యం అక్కడికి తరలించాలని వివరించారు. ధాన్యం నిరంతరాయంగా తరలింపునకు అనుగుణంగా తగినన్ని లారీలు, తగినంత మంది హమాలీలు అందుబాటులో ఉండాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, పౌర సరఫరాల అధికారి రాజేందర్, మేనేజర్ సుధాకర్, డిఎం మార్క్ ఫెడ్ మహేష్, డిఆర్డిఓ విజయలక్ష్మి, జెడ్పీ

సీఈవో భాగ్యలక్ష్మి, డిపిఓ శ్రీనివాస్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో ఇసుక అక్రమ తవ్వకాలు పూర్తిగా నిర్మూలించాలి

- జిల్లా కలెక్టర్ భావేష్ మిశ్రా

విజేత, నిర్మల్ జిల్లా ప్రతినిధి : జిల్లాలో ఇసుక అక్రమ త్రవ్వకాలు పూర్తి స్థాయిలో నిర్మూలించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా సాండ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఇసుక రీచ్ లను గుర్తించాలన్నారు. అక్రమ ఇసుక త్రవ్వకాలని పూర్తిస్థాయిలో నివారిస్తామని చెప్పారు. కేవలం మన ఇసుక వాహనం యాప్ ద్వారానే ఇసుక అమ్మకాలు పారదర్శకంగా జరగాలన్నారు. ఇసుక అక్రమ తవ్వకాలు జరగకుండా చూడాలన్నారు. ఇసుక అక్రమ తవ్వకాలు చేపట్టినా, రవాణా చేసిన చట్ట ప్రకారం కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఇసుక అక్రమ తవ్వకాలు, రవాణాపై సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో నిఘా ఉంచాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీవో రత్న

కళ్యాణి, భూగర్భ జల అధికారి శ్రీనివాస బాబు, డిపిఓ శ్రీనివాస్, రాయల్టీ ఇన్స్పెక్టర్ ఆనంద్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలి..!

- జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

విజేత, మామడ : జిల్లాలో ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో, జిల్లాలో కొనసాగుతున్న ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియపై, జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మండలాల వారి జిల్లాలో ఇప్పటి వరకు పూర్తిచేసిన ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియను గురించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. మిగిలిన ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియను నిర్దేశించిన సమయానికి పూర్తి చేయాలని అన్నారు. అందుబాటులో లేని రైతులకు సంబంధించి వివరాలను వివిధ మార్గాల్లో అన్వేషించాలని సూచించారు. రిజిస్ట్రీ ప్రక్రియలో ఏవైనా సాంకేతిక సంబంధమైన ఇబ్బందులు ఉంటే పై అధికారుల దృష్టికి తీసుకురావాలని చెప్పారు. ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియ మొత్తం ఎటువంటి తప్పులు లేకుండా పూర్తి చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి అంజిప్ర

సాద్, ఇతర అధికారులు, మండల వ్యవసాయ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

విభిన్నంగా వివాహ వార్షికోత్సవ వేడుక

- వృద్ధాశ్రమంలో ఆనందాన్ని పంచుకున్న ప్రవీణ్ దంతులు

విజేత, మామడ : మండల ఉప సర్పంచ్ ప్రవీణ్ దంపతులు తమ పెళ్లిరోజు వేడుకను భిన్నంగా నిర్వహించి అందరి ప్రశంసలు అందుకుంటున్నారు. సాధారణంగా పెళ్లిరోజు సందర్భంగా కేక్ కటింగ్‌లు, పార్టీలు, కుటుంబ సభ్యులతో వేడుకలు జరుపుకుంటారు. కానీ ప్రవీణ్ మాత్రం తన ప్రత్యేక దినాన్ని వృద్ధాశ్రమంలోని పెద్దలతో గడిపి మానవత్వాన్ని చాటుకున్నారు.జీవిత చివరి దశలో ఒంటరిగా జీవిస్తున్న వృద్ధులకు "మేము మీ పిల్లలమే" అన్న భావనతో ఓ పూట మంచి భోజనం ఏర్పాటు చేసి వారితో ఆప్యాయంగా గడిపారు. ఈ సందర్భంగా వృద్ధులు ఆనందం వ్యక్తం చేస్తూ ఆయనకు ఆశీస్సులు అందించారు.అంతేకాకుండా, వృద్ధాశ్రమంలోని పెద్దలకు ప్రతి నెల అవసరమైన మందులను కూడా అందించేందుకు

ప్రవీణ్ ముందుకు వచ్చారు. బీపీ, షుగర్ టాబ్లెట్లు సహా వారికి అవసరమైన అన్ని రకాల మందులను ప్రతి నెల అందిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఆయన తీసుకున్న ఈ నిర్ణయంపై స్థానికులు ప్రశంసలు కురిపిస్తున్నారు.ప్రవీణ్ లాంటి వారు తమ ఉత్సవ వేడుకలను అనాథలుగా భావించే పెద్దలతో పంచుకుంటే, వారు ఎప్పుడూ ఒంటరితనం అనుభవించరు అని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. సమాజంలో ప్రతి ఒక్కరూ తమ ప్రత్యేక రోజుల్లో ఇలాంటి సేవా కార్యక్రమాలు చేస్తే ఎంతోమంది జీవితాల్లో ఆనందం నింపిన వారమవుతామని పలువురు పేర్కొన్నారు.ఇలాంటి సేవా కార్యక్రమాలు యువతకు ఆదర్శంగా నిలుస్తాయని ప్రజలు కొనియాడుతున్నారు.

విజేత
ఆదిలాబాద్
ఆదిలాబాద్, మంచిర్యాల, నిర్మల్,
కొమురంభీం ఆసిఫాబాద్

కోనేరులో స్నానానికి వెళ్లి యువకుడి మృతి

విజేత, నిర్మల్ జిల్లా ప్రతినిధి : నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండల్ తాండ్ర (జి) గ్రామానికి చెందిన శ్రీనివాస్ గౌడ్ కుటుంబం దిలావర్పూర్ మండలం దిలావర్పూర్ గ్రామం పోచమ్మతల్లి దర్శనానికి వెళ్లి, గుడి పక్కనే ఉన్న కోనేరులు స్నానం చేస్తుండగా కాలు జారీ తన కుమారుడు రోహిత్ గౌడ్ కోనేరులో పడి మునిగిపోయాడు. చుట్టుపక్కని వారు గమనించి అతనికి కోనేరు నుంచి బయట తీసినప్పటికీ అప్పటికే తను మృతి చెందాడు. స్థానికులు మరియు తల్లిదండ్రులు ఇచ్చిన సమాచారం మేరకు దిలావర్పూర్ పోలీసులు ఘటనా స్థలానికి వచ్చి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

దయనీయ స్థితిలో ఉన్న యువకునికి గ్రామస్థుల తమవంతు చేయూత

- మరిన్ని విరాళాల కోసం అభ్యర్థన..!

విజేత, మామడ : పేద కుటుంబంలో పుట్టిన రాథోడ్ రెడ్యా గత నెలరోజులుగా ఆరోగ్యం బాగాలేకపోవడంతో చికిత్సకోసం నిర్మల్ పట్టణం లోని ఆసుపత్రి లో చేరారు.మండలంలోని జైరాం తండా గ్రామానిక చెందిన రాథోడ్ రెడ్యా ఎడమ చేతికి ఇన్ఫెక్షన్ కావడంతో డాక్టర్ సలహాతో ఎడమ చేతిని పూర్తిగా తీసివేశారు. దీనికి మూడు లక్షల రూపాయల ఖర్చు అవడం జరిగింది.పేద కుటుంబంలో పుట్టిన రెడ్యాకి ఈ డబ్బులు చెల్లింపు చాలా భారంగా మారింది. స్పందించిన జైరాం తండా సర్పంచ్ జాదవ్ కైలాస్, గ్రామ పెద్ద మనుషులు,యూత్ సభ్యుల సహకారంతో ప్రతి ఇంటి నుంచి చందా రూపంలో కొంతమంది ఇతర గ్రామాల దాతలద్వార విరాళాలు సేకరించి మొత్తం 70,000/- జమ కావడంతో ఈ మొత్తం బాధితునికి అందజేయడం జరిగింది. స్పందించి చందాలు చేసినందుకు యూత్ సభ్యులకు గ్రామ సర్పంచ్ జాదవ్ కైలాస్ నాయక్,జాదవ్ గోపాల్, కారోబర్ రాథోడ్, రాయలు,దావూ జాదవ్. దేశ్య గ్రామ పెద్ద మనుషులు వారితో కలిసి ముందుకు రావడం జరిగింది. ఇంకా ఎవరైనా సహృదయంతో దాతలు ఎవరైనావుంటే ముందుకువచ్చి సాయం చేస్తే నిరుపేద అయిన రెడ్యా కుటుంబానికి ఆసరాగా ఉంటుందని అభ్యర్థిస్తున్నారు.

సుశీల్ రెడ్డిని ఘనంగా సన్మానించిన

పంచాయితీరాజ్ శాఖ అధికారులు, సిబ్బంది

విజేత, మామడ : గత రెండేళ్లుగా మండల ఎంపీడీవోగా సేవలు అందించిన సుశీల్ రెడ్డి ఇటీవల పదోన్నతి పొంది దేవదాయశాఖా సహాయ కమిషనర్ గా నియమితులయ్యారు. కాగా మంగళవారంరోజున కార్యాలయంలో పంచాయితీ రాజ్ సిబ్బంది వీడ్కోలు సభ నిర్వహించి ఆయన్ను ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా భవిష్యత్తులో ఆయన మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు

విజేత
మహబూబ్ నగర్
మహబూబ్ నగర్, జోగులాంబ గద్వాల, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట

బ్యాంకుల వద్ద కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేసుకోవాలి - మక్తల్ సీఐ రామ్ లాల్

విజేత కృష్ణ : కృష్ణ మక్తల్ సీఐ రామ్ లాల్, ఎస్ఐ భాగ్యలక్ష్మి రెడ్డి ల ఆధ్వర్యంలో, పోలీసు సిబ్బంది మక్తల్ లోని బ్యాంక్ ల వద్ద భద్రత ఏర్పాట్లను తనిఖీలు నిర్వహించి, బ్యాంక్ అధికారులకు భద్రతా పరమైన సూచనలు చేశారు. అనంతరం బ్యాంకుల వద్ద కస్టమర్లకు లావాదేవీలు జరిపే సమయంలో అమౌంట్ ఇంటికి తీసుకెళ్లే సమయంలో జాగ్రత్తలు పాటించాలని అవగాహన కల్పించడం జరిగింది అని ఈ సందర్భంగా సీఐ రామ్ లాల్ మాట్లాడుతూ బ్యాంకులలో, ఏటీఎంల వద్ద పట్టుదితమైన భద్రత ఏర్పాట్లు చేసుకో వాలని, ప్రతిరోజు లావాదేవీలు జరపడానికి వచ్చే కస్టమర్లు అప్రమ త్తంగా ఉండాలని, అధిక మొత్తం లో డబ్బులు డ్రా చేసే సమయంలో, తీసుకొని వెళ్లే సమయంలో ఏమరపాటుగా ఉండరాదని తగిన జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ఏటీఎంలో డబ్బులు డ్రా చేసే సమయంలో కొత్త వ్యక్తులకు ఏటీఎం కార్డ్స్ ఇవ్వరాదని, అపరిచిత వ్యక్తులు చెప్పే మాటలను నమ్మరాదని తెలిపారు. ప్రస్తుత కాలంలో బ్యాంకుల వద్ద దొంగలు అధిక మొత్తంలో లావాదేవీలు జరిపే వారిపై మాటు వేసి ఎక్కువ మొత్తంలో డబ్బులు తీసుకుపోయే సమయంలో వెంట ఫాలో అయి మార్గమధ్యలో ఎక్కడైనా ఆపిన ప్రజలందరు చూస్తుండగానే రెప్పపాటు కాలంలోనే దొంగతనాలు చేసి తప్పించు కోని వెళ్లడం జరుగుతుందని కావున బ్యాంకు వచ్చే ప్రజలు కస్టమర్లు జాగ్రత్తలు పాటించాలని ఎక్కువ మొత్తంలో డబ్బులు ఉంటే ఇద్దరు ముగ్గురు ఉండి తగిన జాగ్రత్తలు పాటించాలని సిఐ రామ్ లాల్ తెలిపారు.

ధాన్యం కొనుగోళ్లలో జాప్యం

- రోడ్డుపై వడ్లు పోసి నిప్పు పెట్టిన వనపర్తి రైతుల ఆగ్రహం

విజేత, వనపర్తి : వనపర్తి జిల్లావ్యాప్తంగా ఎక్కడ చూసినా ఐకేపీ కేంద్రాలు, మార్కెట్ యార్డుల్లో ధాన్యం కుప్పలు దర్శనమిస్తున్నాయి. పండించిన పంటను అమ్ముకోవడానికి కొనుగోలు సెంటర్ల దగ్గర రైతులు రోజుల తరబడి పడిగాపులు కాస్తూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ధాన్యం కొనుగోలు విషయంలో తన మొండివైఖరిని విడనాడి, తక్షణమే రైతులను ఆదుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.ఈ నేపథ్యంలో వనపర్తి మండలం రాజపేట గ్రామంలో కొనుగోళ్లు జరగడం లేదని ఆరోపిస్తూ రైతులు ఉగ్రరూపం దాల్చారు. వనపర్తి – కొత్తకోట ప్రధాన రహదారిపై ధాన్యం పోసి, దానికి నిప్పుపెట్టి తమ నిరసన తెలియజే శారు. కేంద్రాలు ప్రారంభించి 45 రోజులు గడుస్తున్నా తూకం వేయడంలో సక్రమంగా వ్యవహరించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం రాజపేట రోడ్డుపైనే బైఠాయించి భారీ రాస్తారోకో చేపట్టడంతో వాహనాలు నిలిచిపోయి తీవ్ర ఉద్రిక్తత నెలకొంది.

పాలమూరుపై కాంగ్రెస్‌ది మొద్దునిద్ర

- మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి



విజేత, నాగర్‌కర్నూల్ : 'పాలమూరు-రంగారెడ్డి' ఎత్తిపోతల పథకంపై రేవంత్‌రెడ్డి సర్కార్ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ బీఆర్ఎస్ పోరుబాట పట్టడంతోనే ప్రభుత్వం మొద్దు నిద్ర లేచిందని నాగర్‌కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి విమర్శించారు. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడే 90 శాతం పనులు పూర్తయ్యాయని, మిగిలిన 10 శాతం పనులను పూర్తి చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తోందని మంగళవారం ఒక ప్రకటనలో ఎద్దేవా చేశారు. పనులు పూర్తి చేస్తే ఆ క్రెడిట్ అంతా కేసీఆర్‌కు దక్కుతుందన్న అక్కసుతోనే కాల్వల టెండర్లను రద్దు చేశారని ఆరో పించారు.పాలమూరు బిడ్డనని చెప్పుకునే రేవంత్‌రెడ్డి, సొంత జిల్లా ప్రాజెక్టులపై ఇంతవరకు సమీక్ష చేయకపోవడం సిగ్గుచేటన్నారు. ఇప్పటికే పనులు పూర్తి చేసి ఉంటే ఈ ఏడాది నార్లాపూర్, ఏదుల, వట్టెం, కర్వెనల్లో 45 టీఎంసీల నీటిని నింపుకొనే అవకాశం ఉండేదని పేర్కొన్నారు. ప్రాజెక్టు పనుల జాప్యంపై నార్లాపూర్ నుంచి ఉదండాపూర్ వరకు బీఆర్ఎస్ పాదయాత్ర చేపట్టాలని నిర్ణయించడం, ముగింపునకు కేసీఆర్‌ను ఆహ్వానించాలని భావించ డంతోనే ప్రభుత్వంలో కదలిక వచ్చిందన్నారు. బీఆర్ఎస్ ఉద్యమా నికి భయపడి, తమ తప్పిదాలు ఎక్కడ బయటపడతాయోననే సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పుడు కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో మొక్కుబడి సమీక్షలు నిర్వహిస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా కాలయాపన మానాలని, కేసీఆర్‌పై కక్షతో పాలమూరు రైతులకు అన్యాయం చేయకుండా క్షేత్రస్థాయిలో పనులు పూర్తి చేయాలని మర్రి జనార్దన్‌రెడ్డి డిమాండ్ చేశారు.

మార్చురీలో ఫ్రీజర్లు లేవని మృతదేహాలను ఆరుబయటే వదిలేసిన అధికారులు

విజేత, హైదరాబాద్ : గత ప్రభుత్వ హయాంలో మెరుగైన వసతులతో నడిచిన సర్కార్ దవాఖానాలు.. నేడు కనీస సదుపాయాలు లేక రోగులను బెంబేలెత్తిస్తున్నాయి. జనం ప్రభుత్వ ఆసుపత్రికి రావాలంటేనే భయపడే పరిస్థితి నెలకొంది. తాజాగా జోగులాంబ గద్వాల జిల్లా కేంద్ర దవాఖానలో మౌలిక వసతుల లేమి కారణంగా మృతదేహాలకు దక్కాల్సిన కనీస గౌరవం కూడా దక్కడం లేదు. మార్చురీలో ఫ్రీజర్లు పనిచేయకపోవడంతో సిబ్బంది మృతదేహాలను ఆరుబయటే వదిలేయడం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.వివరాల్లోకి వెళ్తే.. గద్వాల జిల్లా కేంద్రంలోని పిల్లిగుండ్ల కాలనీలో ఒక గుర్తుతెలియని వ్యక్తి (48) మరణించి ఉండటాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో రాత్రి 8:40 గంటల ప్రాంతంలో పోలీసులు సదరు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ఆసుపత్రికి తరలించారు. అయితే మార్చురీలోని ఫ్రీజర్లు ఏవీ పనిచే యడం లేదని, పైగా పైఅధికారుల అనుమతి ఉంటేనే శవాన్ని లోపలికి తీసుకుంటామని దవాఖాన సిబ్బంది ఖరాఖండీగా చెప్పారు.దీంతో చేసేదేమీ లేక, దాదాపు రెండు గంటల పాటు వేచి చూసిన పోలీసులు.. మృతదేహాన్ని మార్చురీ భవనం బయటే వదిలేసి వెళ్ళిపోయారు. ఈ దారుణంపై హాస్పిటల్ సూపరింటెండెంట్ ఝాన్సీలక్ష్మిని వివరణ కోరగా.. మార్చురీలో గత కొద్దిరోజులుగా ఫ్రీజర్లు మూలపడ్డ మాట వాస్తవమేనని, అత్యవసర సమయాల్లో బయట మార్కెట్ నుండి ప్రైవేట్ ఫ్రీజర్ తెప్పించి శవాలను భద్రపరుస్తున్నామని తెలిపారు. జిల్లా కేంద్ర దవాఖానలో కనీసం శవాలను దాచే ఫ్రీజర్ కూడా లేకపోవడంపై ప్రజలు, రోగుల బంధువులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు.

కష్టపడి పనిచేసే కార్యకర్తలకు బీఆర్ఎస్‌లో తగిన గుర్తింపు - మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

విజేత, జయశంకర్ భూపాలపల్లి : జయశంకర్ భూపాలపల్లి సోమవారం ఐడిఓసి కార్యాలయంలో పుష్కర విధులు కేటా యించిన అధికారులు, సిబ్బందితో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని, ఈ 12 రోజులు చాలా ప్రధా నమని అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. జిల్లాలో గత సంవత్సరం పెద్ద ఎత్తున సరస్వతి పుష్కరాలు జరుపుకున్నా మని, ఆవిధంగానే అంత్య పుష్కరాలు నిర్వహించాలని తెలిపారు. ప్రతిరోజు అధిక సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున అధికార యంత్రం అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. ప్రతి అధికారికి కేటాయించిన విధులను బట్టి ఆయా ప్రాంతాల్లో ముందస్తుగా పర్యటించి ఏర్పాట్లు పరిశీ లన చేయాలని ఆదేశించారు. గైర్హాజరైన అధికారులకు, సిబ్బందికి మెమోలు జారీ చేయాలని, తగు చర్యలు నిమిత్తం ఆయా శాఖలకు సిఫారసు చేయనున్నట్లు ఆయన స్పష్టంచే శారు. 21వ తేదీ ఉదయం 5.30 గంటలకు పుష్కరాలు ప్రారంభమవుతాయని తెలిపారు. ప్రతి రోజు స్వామీజిలు, మంత్రులు, ప్రజా ప్రతినిధులు వచ్చే అవకాశం ఉన్నందున ప్రోటో కాల్ పాటించాలని సూచించారు. సాంస్కృతిక కార్య క్రమాలు పర్యవేక్షణ చేయాలని తెలిపారు. సమాచారం సమగ్రంగా అందించేందుకు కమాండ్ కంట్రోల్ రూము ఏర్పాటు చేయనున్నామని, అలాగే వాకి టాకీ ద్వారా దృష్టికి వచ్చిన సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రత్యేక వైద్యులను అందుబాటులో ఉంచాలని తెలిపారు. ఈ 12 రోజులు చాలా ముఖ్యమని ఎలాంటి ఇబ్బందులు రాకుండా సమన్వయంతో పని చేయాలని అధికా రులకు దిశానిర్దేశం చేశారు. దేవాలయంలో భక్తులు క్యూలైన్ పాటించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. భక్తులు నదిలోకి వెళ్లకుండా గజ ఈతగాళ్ళతో నాటు పడవల ద్వారా పహారా నిర్వహించనున్నట్లు తెలిపారు. విధులు నిర్వహించే అధికా రులు సిబ్బందిని పర్యవేక్షణ చేస్తూ ఎలాంటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. తాత్కాలిక బస్టాండ్ నుంచి ఘాట్స్ వరకు భక్తుల సౌకర్యార్థం ఉచితంగా షటిల్ బస్సులు నడపాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, డీఆర్వో వసంత కుమారి, భూపా లపల్లి, కాటారం ఆర్డీఓలు హరికృష్ణ, రవీందర్ అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

క్రియేటివిటీనా... వల్గారిటీనా..?

- వ్యూస్, ఫాలోవర్స్ కోసం విలువలను తాకట్టు పెడుతున్న 'డిజిటల్' సంస్కృతి!

ఒకప్పుడు సమాజంలో మంచి గుర్తింపు రావాలంటే ఎంతో ప్రతిభ ఉండాలి, కష్టపడే తత్వం ఉండాలి. అందరితో మెప్పు పొందాలంటే ఎన్నో ఏళ్ల సాధన అవసరమయ్యేది. కానీ, ఇప్పుడు చేతిలో ఒక స్మార్ట్‌ఫోన్, ముందొక కెమెరా, ఇంటర్నెట్ కనెక్షన్ ఉంటే చాలు... ఎవరైనా రాత్రికి రాత్రే "స్టార్" అయిపోతున్నారు.నిజానికి టెక్నాలజీ అనేది మనిషి ఎదుగుదలకు, కొత్త విషయాలు నేర్చుకోవడానికి వచ్చింది. కానీ, దురదృష్టవశాత్తూ అదే టెక్నాలజీ నేడు కొందరి చేతుల్లో సమాజ విలువలను పాడుచేసే ఆయుధంగా మారింది. "కంటెంట్" అనే పేరుతో అసభ్యతను, అశ్లీలతను సోషల్ మీడియాలో పెట్టి కొందరు వ్యాపారం చేస్తున్నారు. వ్యూస్ కోసం, లైక్స్ కోసం, ఫాలోవర్స్ కోసం తమ వ్యక్తిత్వాన్ని డిజిటల్ వేలం వేస్తున్నారు. ఇది కేవలం ఫోన్లకు పరిమితమైన ట్రెండ్ కాదు... సమాజాన్ని లోపలి నుంచి పాడుచేస్తున్న ఒక ప్రమాదకరమైన పరిస్థితి.

అశ్లీలతకు క్రియేటివిటీ అనే ముసుగు

"ఇది నా ఇష్టం", "ఇది మోడర్న్ కల్చర్", "ఇది ఒక ఆర్ట్" అంటూ కొందరు అసభ్యతను చాలా సులువుగా వెనకేసుకొస్తున్నారు. అశ్లీల డ్యాన్సులు, డబుల్ మీనింగ్ డైలాగులు, వ్యక్తిగత జీవితాన్ని పబ్లిక్ ప్రదర్శనగా మార్చడం... ఇవన్నీ ఇప్పుడు "కంటెంట్ క్రియేషన్" పేరుతో ట్రెండ్ అవుతున్నాయి. ఒంటిని ప్రదర్శిస్తే వ్యూస్ వస్తాయని, వివాదాస్పదంగా మాట్లాడితే ఫాలోవర్స్ పెరుగుతారని తెలిసిన తర్వాత... కొందరు తమ ప్రతిభను కాకుండా, విలువలను పక్కన పెట్టేస్తున్నారు. జనం బలహీనతలే వీళ్ల వ్యాపారానికి పెట్టుబడి. ఒక అసభ్య వీడియోకు లక్షల వ్యూస్ రాగానే, అది ఎంత దిగజారుడు కంటెంట్ అయినా, సమాజం "లైక్" కొట్టి దాన్ని సక్సెస్ అంటోంది. ఒక తప్పుడు విషయానికి వ్యూస్ వస్తే అది ట్రెండ్ అవుతుంది... ఆ ట్రెండే మెల్లగా మన సంస్కృతిగా మారిపోతుంది. ఇదే అసలైన ప్రమాదం.

డిజిటల్ నేరస్థులు ఎవరు? చేసేవారా... చూసేవారా?

అసభ్య కంటెంట్ చేసేవాళ్లను తిట్టడం చాలా తేలిక. కానీ వాళ్లను కోట్ల మందికి చేరువ చేస్తోంది ఎవరు? మనమే. మన ప్రతి "లైక్", ప్రతి "షేర్", ప్రతి "వ్యూ"... వాళ్ల వ్యాపారానికి మరింత బలాన్ని ఇస్తున్నాయి. మార్కెట్‌లో డిమాండ్ లేకపోతే సప్లై ఉండదు. చూసేవాళ్లు లేకపోతే, చేసేవాళ్లకు అంత ధైర్యం రాదు. కాబట్టి, ఈ డిజిటల్ కాలుష్యంలో కంటెంట్ చేసేవాళ్లే కాదు... దాన్ని ఆగి చూసే ప్రతి వ్యూయర్ కీ బాధ్యత ఉంది. నేడు సోషల్ మీడియా వేదికలు కేవలం వినోదం కోసం మిగలలేదు. కోపం, కామం, సంచలనం, గొడవలు... ఇవే ఇప్పుడు ఎక్కువ వ్యూస్ తెచ్చే వస్తువులుగా మారిపోయాయి.

యువత మనసుల్లో 'డిజిటల్ స్లో పాయిజన్'

యువతరం ఎంతో సున్నితమైన వయసులో ఉంటుంది. వారు దేన్ని ఎక్కువగా చూస్తే దాన్నే త్వరగా ఫాలో అవుతారు. రోజుకు గంటల తరబడి రీల్స్, షార్ట్స్ చూస్తున్న నేటి యువతలో జీవితం పట్ల అవగాహన మారిపోతోంది. ప్రేమ అంటే బాధ్యత కాదు... కేవలం ఆకర్షణ మాత్రమే అనే భ్రమలో బతుకుతున్నారు. సక్సెస్ అంటే కష్టపడి పైకి రావడం కాదు... షార్ట్‌కట్‌లో శరీరాన్ని ప్రదర్శించి లేదా వివాదాలు సృష్టించి సులభంగా డబ్బు సంపాదించడమే అనే తప్పుడు ఆలోచనలు పెరుగుతున్నాయి. దీనివల్ల మహిళల పట్ల గౌరవం తగ్గుతోంది, బంధాల విలువ తెలియడం లేదు. ఈ రీల్స్ వ్యసనం వల్ల యువతలో ఓర్పు, ఆలోచనా శక్తి తగ్గిపోతున్నాయి. ఇది వినోదం కాదు... రేపటి తరం భవిష్యత్తుపై జరుగుతున్న మౌన దాడి.

స్క్రీన్ వెనక మాయాజాలం: నీ బలహీనతే వారి వ్యాపారం

సోషల్ మీడియా కంపెనీల అసలు లక్ష్యం మనకు వినోదం ఇవ్వడం కాదు... మనల్ని ఎక్కువసేపు ఫోన్ స్క్రీన్‌కు బానిసలుగా మార్చడం. మనం ఏ వీడియో దగ్గర ఎక్కువసేపు ఆగామో, ఏ అసభ్యత వైపు ఆకర్షితులమయ్యామో... వెనుక ఉన్న 'అల్గోరిథం' అంతా గమనిస్తుంది. ఆ తర్వాత అలాంటి కంటెంట్‌నే వరుసగా మన ముందుకు నెడుతుంది. ఇక్కడ గుర్తుంచుకోవాల్సిన నిజం ఏమిటంటే... సోషల్ మీడియాలో మనం కస్టమర్ కాదు... మన సమయం, మన మనసు, మన బలహీనతలే అక్కడ అమ్ముడవుతున్న అసలు ప్రొడక్ట్. మత్తు పదార్థాలు మాత్రమే మనిషిని బానిస చేసేవి అనుకుంటాం .. ఇప్పుడు డిజిటల్ కంటెంట్ అదే పని చేస్తోంది.

స్వేచ్ఛ పేరుతో సామాజిక విధ్వంసం

నా అకౌంట్... నా ఇష్టం" అనే మాటకు కూడా కొన్ని హద్దులు ఉండాలి. వ్యక్తిగత స్వేచ్ఛ పేరుతో సమాజ మానసిక ఆరోగ్యాన్ని పాడుచేయడానికి ఎవరికీ హక్కు లేదు. మన కంటెంట్ వల్ల లక్షలాది చిన్నపిల్లల ఆలోచనలు పాడవుతుంటే, యువత తప్పుదోవ పడుతుంటే... అది స్వేచ్ఛ కాదు, బాధ్యతారాహిత్యం. కళ అనేది సమాజాన్ని ఆలోచింపజేయాలి, మనిషిని మార్చాలి. కానీ అశ్లీలతను "ఆర్ట్" అని చెప్పడం... సంస్కృతిని చంపేయడమే. సమాజానికి హాని కలగకుండా మన భావాలను వ్యక్తపరచడమే నిజమైన స్వేచ్ఛ.

పరిష్కారం ఎక్కడ? మారాల్సింది ఎవరు?

ఇన్ఫ్లుయెన్సర్లు :

రెండు నిమిషాల ఫేమ్ కోసం జీవితకాల గౌరవాన్ని కోల్పోవద్దు. డబ్బు ఈరోజు వస్తుంది, రేపు పోతుంది. కానీ వ్యక్తిత్వం పోతే తిరిగి రాదు. సమాజాన్ని ప్రభావితం చేసే స్థాయికి వచ్చినప్పుడు బాధ్యతగా నడుచుకోవాలి.

యువత:

ఎంతమంది మిమ్మల్ని ఫాలో అవుతున్నారన్నది కాదు... మీరు ఎలాంటి విలువలను ఫాలో అవుతున్నారన్నదే ముఖ్యం. వైరల్ కావడం గొప్ప కాదు... సమాజంలో విలువైన వ్యక్తిగా నిలవడం గొప్పది.

తల్లిదండ్రులు :

పిల్లలకు స్మార్ట్‌ఫోన్ కొనిపెట్టడంతో బాధ్యత తీరిపోలేదు. వారు ఫోన్లలో ఏం చూస్తున్నారు? ఎవరిని ఫాలో అవుతున్నారు? అనే విషయాలపై కన్నేసి ఉంచాలి. ఈ కాలంలో "డిజిటల్ పేరెంటింగ్" చాలా అవసరం.

ప్రభుత్వం & చట్టాలు: అశ్లీల కంటెంట్, డబుల్ మీనింగ్ రీల్స్ ద్వారా యువతను తప్పుదోవ పట్టించే వారిపై సైబర్ చట్టాల ద్వారా కఠిన చర్యలు తీసుకోవాలి. చట్టాలను మరింత బలోపేతం చేయాలి.సమాజం: మనమే అసభ్యతను చూడటం, ప్రోత్సహించడం మానేస్తే... దానికి డిమాండ్ దానంతట అదే తగ్గిపోతుంది.

మంచి ఆలోచనలను, సమాజానికి ఉపయోగపడే కంటెంట్‌ను మాత్రమే మన 'లైక్' ద్వారా సపోర్ట్ చేయాలి.

ఒక దేశాన్ని నాశనం చేయడానికి యుద్ధాలు అవసరం లేదు. ఆ దేశ యువత ఆలోచనలను, నైతికతను నాశనం చేస్తే చాలు... ఆ దేశ భవిష్యత్తు తనంతట అదే కూలిపోతుంది.నేడు మనం చూస్తున్న ఈ డిజిటల్ అశ్లీల సంస్కృతి... కేవలం ఫోన్ స్క్రీన్‌కు పరిమితమైన తాత్కాలిక సమస్య కాదు. ఇది సమాజపు నైతిక పునాదులను లోపల నుంచే తవ్వేస్తున్న ఒక నిశ్శబ్ద విపత్తు! వ్యూస్ కోసం విచక్షణను, లైక్స్ కోసం లజ్జను, ఫాలోవర్స్ కోసం భవిష్యత్తును తాకట్టు పెడుతూ పోతే... రేపు మనం చూసేది ప్రగతి పథంలో నడిచే "డిజిటల్ ఇండియా" కాదు, విలువలు పూర్తిగా శూన్యమైన ఒక రోగగ్రస్త సమాజం.

స్మార్ట్‌ఫోన్ అనే శక్తివంతమైన సాధనం ఇప్పుడు మన చేతిలోనే ఉంది. దాన్ని సంస్కృతిని కూల్చే ఆయుధంగా వాడుకుందామా? లేక రేపటి తరాన్ని తీర్చిదిద్దే సంస్కారంగా మార్చుకుందామా? తేల్చుకోవాల్సింది మనమే. ఎందుకంటే... మనకు కావలసింది క్షణకాలం ట్రెండ్ అయ్యే అసభ్యత కాదు, తరతరాలు గర్వపడే ఉజ్వల భవిష్యత్తు!

జలధార, జలహారతి పనులను పరిశీలించిన ఎంపిడివో లతీఫ్ ఖాన్

విజేత, రామసముద్రం : మండలంలోని మూగవాడి గ్రామపంచాయతి లో ని మంచం చెరువు, దామర్ల చెరువులో జరుగుతున్న ఉపాధి హామీ పథకం క్రింద చేపట్టిన జలధార జలహారతి పనులను మండల ఎంపిడిఓ లతీఫ్ఖాన్ మంగళవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. జలధార జలహారతి లో భాగంగా మండలంలో మూగవాడి దామర్ల చెరువు,మంచం చెరువు జరుగుతున్న ఫిడర్ ఛానల్ పనుల ఎంపిడిఓ లతీఫ్ ఖాన్, ఫీల్డ్ అసిస్టెంట్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ ఉపాధి హామీ కూలీల స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు.అలాగే మాలేనత్తం ఎస్ డబ్ల్యూ పిసి షెడ్ ను ఆకస్మిక తనిఖీ చేశారు. గ్రామ పంచాయతీ లో ప్రతి రోజు పారిశుద్యం పనులు చేపట్టాలని తడి చెత్త పొడి చెత్త వేరు చేసి డంపింగ్ యార్డ్ కు తరలించాలని కార్మికులకు తెలియజేసారు. మూగవాడి స్వర్ణ గ్రామ కార్యాలయాన్ని సందర్శించి సిబ్బంది రిజిస్టర్ లను పరిశీలన చేశారు. పంచాయతీ స్వర్ణ గ్రామ అధికారులతో మాట్లాడుతూ ప్రతి రోజు గ్రామాలను సందర్శించి డ్రైనేజి, విద్యుత్, తాగునీరు పై ప్రత్యేక శ్రద్ద వహించాలని ప్రజలకు అవసరాలు తీర్చాలని, ఇంటి ఇంటికి వెళ్లి సెన్సస్, కే వై సి తప్పక చేయాలన్నారు,ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ లతీఫ్ ఖాన్,ఫీల్డ్ అసిస్టెంట్ లు పంచాయతీ అధికారులు,రైతులు, ఉపాధి కూలీలు, కార్మికులు పాల్గొన్నారు.

మహిళలపై జరుగుతున్న నేరాలు సైబర్ నేరాలు గంజాయి వినియోగంపై కలిగే సమస్యలపై అవగాహన సదస్సు

విజేత,మెంటాడ: మహిళలపై నేరాలు, సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలు జరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై కే సీతారాం మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు.మెంటాడ మండలం కంటు భుక్తివలస గ్రామ చెరువులో ఉపాధి హామీ పనులు నిర్వహిస్తున్న వేతనదారులకు ఆంధ్ర ఎస్సై కే సీతారాం మహిళలపై నేరాలు, సైబర్ నేరాలు మరియు రోడ్డు ప్రమాదాలు పై తన సిబ్బందితో కలిసి ప్రచార రథంతో వచ్చి అవగాహన కల్పించారు.తల్లిదండ్రులు పిల్లలను చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలని, సైబర్ నేరాలు జరిగినట్లయితే ఒక గంటలో పోలీస్ సిబ్బందికి తెలియచేయాలని, మహిళలపై ఎటువంటి నేరాలు జరిగిన అప్రమత్తంగా ఉండి సమాచారం అందించాలని,ముఖ్యంగా గంజాయి అమ్మిన సేవించిన మాకు తెలియజేయాలన్నారు.మీ పిల్లలు ఆన్లైన్ గేమ్ లు, గంజాయి సేవించడం లాంటి చెడువ్యసనాలు పాలు కాకుండా సరైన మార్గంలో పిల్లలను ముంచే బాధ్యత తల్లిదండ్రులు తీసుకోవాలని మరియు రోడ్డు ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తగా తీసుకోవాలని ముఖ్యంగా మీ యొక్క బ్యాంకు ఎకౌంటు నంబర్ మరియు ఆధార్ కార్డు నెంబర్ అపరిచితులకు తెలియనివ్వకూడదని అన్నారు. ఎస్సై సీతారాములు వెంట కానిస్టేబుల్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్ మహా నివేదనను ప్రారంభించిన ఎమ్మెల్యే అంజిబాబు

విజేత, భీమవరం : ఎంతో భక్తిశ్రద్ధలతో సంప్రదాయ బద్ధంగా వారంరోజులపాటు శ్రీహనుమజ్జయంతి వేడుకలను నిర్వహించడం ఆ హనుమాన్ అనుగ్రహమేనని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజి బాబు) అన్నారు. భీమవరం సుంకర పద్దయ్య వీధిలోని 25 అడుగుల శ్రీఅభయ ఆంజనేయ స్వామి దేవస్థానంలో శ్రీహనుమజ్జయంతి ముగింపు సందర్భంగా మంగళవారం అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే అంజిబాబు స్వామివారిని దర్శించుకుని మహా నివేదనను ప్రారంభించారు. దైవ కార్యక్రమాల్లో అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు. అనంతరం వేలాది మంది భక్తులు స్వామివారి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పేటలో రూ. 45.30 లక్షల నగదు సీజ్

- ఐటీ శాఖకు అప్పగింత

విజేత, చిలకలూరిపేట రూరల్ : పల్నాడు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పేట రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ జి. అనిల్ కుమార్ తన సిబ్బందితో కలిసి మంగళవారం మే.19.2026 రాత్రి మండల పరిధిలోని తాతపూడి జాతీయ రహదారిపై ముమ్మరంగా వాహన తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీలో భాగంగా విజయవాడ నుండి చెన్నై వెళ్తున్న ఐరా ట్రావెల్స్ బస్సును సోదా చేయగా, భారీగా నగదు పట్టుబడింది.బస్సులో ప్రయాణిస్తున్న నరసరావుపేటకు చెందిన షేక్ మొహమ్మద్ హనీఫ్ వద్ద ఎలాంటి ఆధారాలు లేని రూ. 45,30,000/- (నలభై ఐదు లక్షల ముప్పై వేల రూపాయల) నగదును పోలీసులు గుర్తించారు. సదరు వ్యక్తిని విచారించగా, ఈ డబ్బుతో బంగారం కొనడానికి చెన్నై వెళ్తున్నట్లు తెలిపాడు. అయితే, ఈ నగదుకు సంబంధించి అతని వద్ద ఎటువంటి సరైన రశీదులు కానీ, పత్రాలు కానీ లేకపోవడంతో పోలీసులు ఆ మొత్తాన్ని స్వాధీనం చేసుకున్నారు. సీజ్ చేసిన నగదును తదుపరి విచారణ నిమిత్తం విజయవాడలోని ఆదాయపు పన్ను (ఇన్కమ్ టాక్స్) శాఖ అధికారులకు అప్పగించినట్లు ఎస్ఐ అనిల్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ఎవరైనా చట్టవిరుద్ధంగా, అక్రమంగా నగదు తరలిస్తున్నట్లు తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించి సహకరించాలని ప్రజలను కోరారు.

కిషోరి బాల బాలికలకు చట్టాలపై మరియు బాలల రక్షణ అంశంపై అవగాహన సదస్సు

విజేత, భీమవరం : భీమవరంమండలం యానమదుర్రు గ్రామంలో సీడీపీఓటి.కే.వి.లక్ష్మికాంతం అధ్యక్షతన చట్టాలపై మరియు బాలలరక్షణ అంశంపై అవగాహన సదస్సును నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న సీడీపీఓ మాట్లాడుతూ బాలికల భద్రత,హక్కులు మరియు చట్ట పరమైన రక్షణపై విపులంగా అవగాహన కల్పించారు.ముఖ్యంగా పోక్సో చట్టం ద్వారా 18 సంవత్సరాల లోపు పిల్లలను లైంగిక వేధింపుల నుండి రక్షించేందుకు ప్రభుత్వం తీసుకొచ్చిన నిబంధనలను వివరించారు.మంచి స్పర్శ-చెడు స్పర్శ మధ్య తేడాను గుర్తించడం,అపరిచితుల పట్ల అప్రమత్తంగాఉండడం, ప్రమాద పరిస్థితుల్లో ధైర్యంగా లేదుచెప్పడం మరియు వెంటనే తల్లిదండ్రులు లేదా ఉపాధ్యా యులకు సమాచారం ఇవ్వడం వంటి అంశాలను వివరించారు.అలాగే బాల్య వివాహ నిషేధ చట్టం (పిసిఎంఎ) గురించి వివరిస్తూ అమ్మాయిల వివాహ కనీస వయస్సు18 సంవత్సరాలు, అబ్బాయిల వివాహ కనీస వయస్సు 21 సంవత్సరాలు అని తెలిపారు.బాల్య వివాహాల వల్ల బాలికల ఆరోగ్యం, విద్య మరియు భవిష్యత్తుపై కలిగే ప్రతికూల ప్రభావాలను వివరించారు.బాలికలు ఉన్నత విద్యను అభ్యసించి స్వయం సమృద్ధి సాధించాలని సూచించారు. సూపర్వైజర్ షాహీదా ఖానం మాట్లాడుతూ గృహహింస నిరోధక చట్టం (డివి చట్టం) పై అవగాహన కల్పిస్తూ కుటుం బంలో మహిళలు మరియు బాలికలపై జరిగే హింస, వేధింపులు,బెదిరింపులు చట్టరీత్యా నేరమని తెలిపారు.ఇలాంటి పరిస్థితుల్లో మహిళలు భయపడకుండా సహాయం కోసం అధికారులను సంప్రదించాలని సూచించారు.విద్య హక్కు చట్టం (ఆర్.టి.ఇ చట్టం) ప్రకారం 6 నుండి 14 సంవత్స రాల పిల్లలందరికీ ఉచిత మరియు తప్పనిసరి విద్యహక్కు కల్పించబడిందని తెలిపారు.ప్రతి బాలిక విద్యను పూర్తి చేయడం ద్వారా సమాజ అభివృద్ధికి తోడ్పడగలదని పేర్కొన్నారు.అలాగే వర కట్న నిషేధచట్టం వరకట్నం తీసుకోవడం, ఇవ్వడం చట్టవిరుద్ధమని తెలియజేశారు. వరకట్నం కారణంగా కుటుంబాలలో ఏర్పడే సమస్యలు, మహిళలపై జరిగే వేధింపుల గురించి వివరించారు.ఈ సందర్భంగా వీడియోల ప్రదర్శన, గ్రూప్ చర్చలు, రోల్ ప్లే కార్యక్రమాల ద్వారా పాల్గొన్న వారికి చట్టాలపై సులభంగా అర్థమయ్యే విధంగా అవగాహన కల్పించారు బాలికల రక్షణ, విద్య మరియు ఆరోగ్య పరిరక్షణ ప్రతి కుటుంబం మరియు సమాజం యొక్కబాధ్యత అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సూప ర్వైజర్లు,అంగన్‌వాడీ కార్యకర్తలు, మరియు మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

వైసిపి హయాంలోనే ఎస్సీలపై దౌర్జన్యకాండ

విజేత, సంగారెడ్డి ప్రతినిధి : సంగారెడ్డి, పరిశ్రమలలో ప్రమాదాలు సంభవించిన సమయాలలో చేపట్టాల్సిన తక్షణ చర్యలు, తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తల విషయంలో సన్నద్ధతను తెలుసు కునేందుకు వీలుగా సోమవారం సంగారెడ్డి జిల్లాలోని బయోకాన్ లిమిటెడ్ పాశమైలారంలో చేపట్టిన మాక్ ఎక్సర్ సైజ్ విజయవంతంగా పూర్తయింది. అదనపు కలెక్టర్ పాండు, అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి పర్యవేక్షణలో నిర్వహించిన ఈ మాక్ డ్రిల్ జిల్లా యంత్రాంగం అన్ని విధాలుగా సమాయత్తం అయి ఉందన్న విషయాన్ని ప్రయోగాత్మకంగా తెలిసింది. విపత్తుల సమయంలో ప్రాణ, ఆస్తి నష్టాన్ని నివారించేలా మాక్ ఎక్సర్ సైజ్ ద్వారా చేపట్టిన సహాయక చర్యలు వాస్తవికతను తలపించేలా ఉన్నాయి. అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో వ్యవహరిస్తూ, పారిశ్రామిక ప్రమాదాల సమయాలలో ఏవిధంగా వ్యవహరించాలన్నది ఆచరణాత్మక రూపంలో చేసి చూపించారు. అంబులెన్స్ లు,అగ్నిమాపక శకటాలు, వైద్య బృందాలు, పోలీస్, రెవిన్యూ, ఎన్డిఆర్ఎఫ్ బృందాలు చేపట్టిన సహాయక చర్యలు విపత్తుల నిర్వహణపై సన్నద్ధతను చాటి చెబుతూ ప్రజల్లో, పరిశ్రమ కార్మికుల్లో నమ్మకాన్ని పెంపొందింపజేశాయి. ఆయా శాఖల అధికారులతో పాటు ఎస్.డీ ఆర్ ఎఫ్ బృందం మాక్ డ్రిల్ విజయవంతానికి దోహదపడ్డారు. పోలీస్, ఫైర్, రెవెన్యూ, , హెల్త్, విద్యుత్, పరిశ్రమలు తదితర అన్ని శాఖలు సమన్వయంతో ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తూ మాక్ ఎక్సర్ సైజ్ ను విజయవంతం చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పాండు మాట్లాడుతూ అత్యవసర సమయాల్లో అప్రమత్తతతో నష్టాన్ని నివారించవచ్చని అన్నారు. అన్ని శాఖల అధికారులు, కంపెనీ యాజమాన్యం, ఎన్ డీ ఆర్ ఎఫ్, ఉద్యోగుల సమన్వ యంతో మాక్ డ్రిల్ విజయవంతమైందన్నారు.అడిషనల్ ఎస్పీ చైతన్య రెడ్డి మాట్లాడుతూ, కంపెనీలో ఏర్పాటు చేసిన ఫైర్ ప్రొటెక్షన్ సిస్టమ్ సమర్థవంతంగా పనిచేస్తోందని తెలిపారు. ఏ కంపెనీలోనైనా ప్రమాదం సంభవించిన వెంటనే సంబంధిత అధికారులు పోలీసు శాఖకు సమాచారం అందజేయాలని సూచించారు. అలాగే, కంపెనీ యాజమాన్యం తక్షణ చర్యలు చేపట్టడంతో పాటు సంబంధిత ప్రభుత్వ శాఖలకు వెంటనే సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు. ప్రమాదం జరిగిన తొలి దశలో వేగంగా స్పందించడం వల్ల ప్రమాద తీవ్రతను గణనీయంగా తగ్గించవచ్చని ఆమె తెలిపారు. అన్ని శాఖల అధికారులు, సిబ్బంది , ఆయా బృందాలు సమన్వయంతో పనిచేయడం వల్ల మాక్ డ్రిల్ విజయవంతంగా నిర్వహించగలిగామని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రాజేందర్, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి నాగేశ్వరరావు, పోలీస్ వైద్య ఆరోగ్య, పరిశ్రమలు రెవిన్యూ , విద్యుత్ శాఖ ల అధికారులు, బయోకాన్ కంపెనీప్రతినిధులు,కార్మికులు , తదితరులు పాల్గొన్నారు.

రైతులుకి అండగా కూటమి ప్రభుత్వం

- కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ

విజేత,తాడేపల్లిగూడెం/ పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో : రైతు సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పలు పథకాలను ప్రవేశపెడితే వారికి అండగా ఉంటుందని కేంద్ర భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ పేర్కొన్నారు. మండలంలోని అప్పారావుపేటలో నిర్వహించిన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజా సమస్యల పరిష్కార వేదికను నిర్వహించారు. కేంద్రమంత్రి వర్మ మాట్లాడుతూ ప్రభంజనంలో అన్ని దేశాల కంటే మాదేశంలోని తక్కువ ధరకు ఇంధనం లభిస్తుందని ఇది మోడీ సమర్థ వంత మైన పాలన వల్లే సాధ్యపడింద న్నారు. ఇరాన్ యుద్ధం నేపథ్యంలో ప్రపంచంలో ఏర్పడిన చమురు సంక్షోభం వలన పెట్రోల్ ధరలు స్వల్పంగా పెంచవలసి వచ్చిందన్నారు. పొదుపుచర్యలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన చర్యలకు ప్రజలు సహకరించాలని కోరారు. గత వైసిపి ప్రభుత్వం ప్రజా జనాన్ని దోపిడి చేసిందని ఆరోపించారు. ఎమ్మెల్యే శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రస్తుత కోటను ప్రభుత్వ సంక్షేమ పాలనకు తేడాను ప్రియులు గ్రహించి మంచివానికి అండగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మార్వో రాజరాజేశ్వరి, బిజెపి జిల్లా అధ్యక్షురాలు అయినంపూడి శ్రీదేవి, బిజెపి నియోజకవర్గ కన్వీనర్ ఈతకోట తాతాజీ, జనసేన పట్టణ అధ్యక్షులు వర్తనపల్లి కాశి, జనసేన పెంటపాడు మండలం అధ్యక్షులు పుల్ల బాబి, తాడేపల్లిగూడెం మండలం పార్టీ అధ్యక్షులు అడప ప్రసాదు, పాలూరు వెంకటేశ్వరరావు, అయిపోయిన వెంకటరామయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ చాపల మంగబాయి రమేష్, పసుమర్తి రామ్ లక్ష్మణ్ , పసల కొండ, మద్దాల మణికుమార్ బైనపాలపు ముఖేష్, నీలపాల దినేష్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కలిదిండి వినోద్ వర్మ కూటమి నాయకులు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

2 కోట్లుతో అత్యాధునిక డయాలసిస్ కేంద్రం

విజేత,తాడేపల్లిగూడెం/పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో : తాడేపల్లిగూడెం పరిసర ప్రాంతాల కిడ్నీ బాధితుల వైద్య అవసరాలను తీర్చడం కోసం ఏరియా ఆసుపత్రి ప్రాంగణంలో రూ. 2 కోట్ల వ్యయంతో నిర్మించనున్న నూతన అత్యాధునిక డయాలసిస్ ఆసుపత్రి భవన నిర్మాణానికి కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ, ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ శంకుస్థాపన చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరిం చారు. కేంద్ర ఉక్కు మంత్రిత్వ శాఖ పరిధిలోని నేషనల్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ , కార్పొరేట్ సామాజిక బాధ్యత నిధుల నుండి ఈ భవనాన్ని నిర్మించనున్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ మాట్లాడుతూ, నూతనంగా నిర్మించే ఈ డయాలసిస్ సెంటర్లో ఎనిమిది డయాలసిస్ యూనిట్లతో పాటు ఎనిమిది ఐసీయూ బెడ్స్, అన్ని రకాల ఇతర ఆధునిక వైద్య పరికరాలను అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు తెలిపారు. తాడేపల్లిగూడెంలో ప్రస్తుతం ఉన్న డయాలసిస్ సెంటర్ రోగుల అవసరాలను పూర్తిగా తీర్చలేకపోతోందని ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ తన దృష్టికి తీసుకువచ్చిన వెంటనే స్పందించి, ప్రజారోగ్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ ఈ నిధులు మంజూరు చేయించానని చెప్పారు. రోజురోజుకీ పెరుగుతున్న పేషెంట్లకు స్లాట్ దొరకక, ప్రైవేట్ ఆసుపత్రుల్లో అధిక ధరలు భరించలేక పడుతున్న ఇబ్బందులను తొలగించడమే తమ ప్రభుత్వ ధ్యేయమన్నా రు. కేవలం తాడేపల్లిగూడెం మాత్రమే కాకుండా నరసాపురం పార్లమెంట్ నియోజకవర్గ వ్యాప్తంగా కిడ్నీ బాధితులకు అండగా నిలబడాలనే ఉద్దేశం తో ఇప్పటికే యుద్ధప్రాతిపదికన భీమవరంలో రెండు కోట్ల రూపాయలతో, ఆచంటలో కోటి రూపాయలతో, అత్తిలిలో 75 లక్షల రూపాయలతో డయాల సిస్ భవనాల నిర్మాణంతో పాటు అత్యాధునిక పరికరాల ఏర్పాటు పనులు జరుగుతు న్నాయని, ఈ నాలుగు సెంటర్ల ద్వారా మొత్తం 28 డయాలసిస్ యూనిట్ల సేవలు ప్రజలకు అందుబాటులోకి రానున్నాయని వెల్లడించారు. క్షేత్రస్థాయిలో ప్రజల ఇబ్బందు లు తెలిసిన వ్యక్తిని ప్రజా ప్రతినిధిగా ఎన్నుకుంటేనే అభివృద్ధి సాధ్యమవుతుందని, జమీందార్ కుటుంబాలకు, వారసత్వ రాజకీయాలకు చెందిన వ్యక్తుల వల్ల ఉపయోగం ఉండదని వ్యాఖ్యానించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎమ్మెల్యే బొలిశెట్టి చేస్తున్న కృషికి తాము ఎల్లప్పుడూ అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు. పట్టణంలో స్విమ్మింగ్ పూల్ నిర్మాణం, జడ్పీ ఉన్నత పాఠశాల అభివృద్ధి, ఇండోర్ స్టేడియం, భారీ ఎత్తున రోడ్ల నిర్మాణం తదితర అభివృద్ధి కార్యక్రమాలు బొలిశెట్టి నిరంతర శ్రమకు నిదర్శనమ న్నారు.ఇదే వేదికపై రైల్వే అభివృద్ధి పనుల గురించి కేంద్రమంత్రి ప్రస్తావిస్తూ, తాడేపల్లిగూడెం రైల్వే స్టేషన్‌లో వందే భారత్ ఎక్స్‌ప్రెస్ హాల్ట్‌ను త్వరలోనే తప్పనిసరిగా సాధిస్తానని హామీ ఇచ్చారు. సాంకేతిక సమస్యలు, ఈస్ట్ కోస్ట్ జోన్ విభజన ప్రక్రియ వల్ల అనుమతుల్లో కొంత ఆలస్యమైందని, ఇటీవల సికింద్రాబాద్‌లో రైల్వే జీఎంను వ్యక్తిగతంగా కలిసి ఇక్కడి ఆవశ్యకతను వివరించానని, ప్రస్తుతం ఈ ఫైల్ ఢిల్లీలో రైల్వే బోర్డు చైర్మన్ వద్ద పరిశీలనలో ఉందన్నారు. అలాగే గతంలో మంజూరైన 28 కోట్లకు తోడు మరో 18 కోట్ల రూపాయలు కలిపి మొత్తం 46 కోట్ల నిధులతో తాడేపల్లిగూడెం రైల్వే స్టేషన్‌ను అత్యాధునిక హంగులతో తీర్చిదిద్దుతున్నామని, గూడ్స్ షెడ్ రోడ్డు నిర్మాణానికి 12 కోట్ల రూపాయలు మంజూరు చేయించానని తెలిపారు. పట్టణంలోని నాలుగు ఆర్ఓబీలలో రెండింటికి టెండర్లు పూర్తయ్యాయని, మిగిలిన రెండు భూసేకరణ సమస్యల వల్ల ఆలస్యమయ్యాయని చెప్పారు. అనంతరం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ, కార్యకర్త స్థాయి నుండి కేంద్రమంత్రిగా ఎదిగిన శ్రీనివాస వర్మకు ప్రజల కష్టాలు పూర్తిగా తెలుసని, ఆయన సహకారంతో తాడేపల్లిగూడెం లో అభివృద్ధి కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయని కొనియాడారు. కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలో ఉండటం వల్ల, ప్రధాని మోదీ సహకారంతో రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ వల్లే ఈ అభివృద్ధి సాధ్యమవుతోందని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మార్గదర్శకత్వంలో పాలన సాగుతోందని చెప్పారు. ప్రపంచ దేశాలు తీవ్ర ఇబ్బందులతో ఆందోళనలో ఉన్న సమయంలో కూడా ప్రధాని నరేంద్ర మోదీ సమర్థ నాయకత్వం వల్లే భారతదేశం సుభిక్షంగా ఉందని, ప్రజలు ప్రశాంతంగా ఉన్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రాజ రాజేశ్వరి, మున్సిపల్ కమిషనర్ ఏసుబాబు, ఏరియా హాస్పిటల్ సూపర్నెంట్ విజయలక్ష్మి, తాడేపల్లిగూడెం టీడీపీ ఇంచార్జ్ వలవల మల్లిఖార్జునరావు (బాబ్జి), బీజేపీ జిల్లా అధ్యక్షురాలు అయినంపూడి శ్రీదేవి, బిజెపి నాయకులు ఈతకోట తాతాజీ, పట్టణ జనసేన పార్టీ అధ్యక్షులు వర్తనపల్లి కాశి, జనసేన నాయకులు పుల్లా బాబి, అడపా ప్రసాద్, పాలూరి వెంకటేశ్వరరావు, పైబోయిన ఎర్ర వెంకటరామయ్య, మార్కెట్ యార్డ్ చైర్మన్ చాపల మంగబాయి రమేష్, పసుమర్తి రామ లక్ష్మణ్, పసల కొండ, మద్దాల మణికుమార్, బైన పాలపు ముఖేష్, దినేష్ యాదవ్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కలిదిండి వినోద్ వర్మ తదితర ఎన్డీఏ కూటమికి చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, వైద్య సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

Printed , published and owned by Dr.B.ANIL KUMAR ,@ 407 tharnaka, Hyderabad, Telangana state.Published at DAIWIK PUBLICATIONS Pvt.Ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , warangal dist.telangana state , Editor Dr.B.ANILKUMAR ,RNI TELTEL/2021/81079,cell : 7702866885 , vijethatelugudaily@gmail.com.

మెరుగైన వైద్య సేవలు అందించడంలో రాష్ట్రంలో ప్రథమ స్థానంలో పశ్చిమ గోదావరి జిల్లా పీహెచ్సీలు

- 34 పిహెచ్సిలో 33 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు 'A' గ్రేడ్
- జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బందికి ప్రత్యేక అభినందనలు
- జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

విజేత, భీమవరం : పశ్చిమ గోదావరి జిల్లా ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ పనితీరు కనబరిచి మరోసారి జిల్లా వైద్య ఆరోగ్య వ్యవస్థ ప్రతిష్టను నిలబెట్టాయని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు.హెల్త్ మేనేజ్‌మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన తాజా పనితీరు అంచనాల్లో జిల్లాలోని 34 పీహెచ్సిలలో 33 కేంద్రాలు 'A' గ్రేడ్ సాధించడం గర్వకారణమని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న నిరంతర పర్యవేక్షణ, వైద్య సిబ్బంది కృషి, గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే సంకల్పమే ఈ విజయానికి కారణమని కలెక్టర్ తెలిపారు. అవుట్ పేషెంట్ సేవలు, ఇన్ పేషెంట్ సేవలు, ల్యాబ్ పరీక్షలు, గర్భిణీ సేవలు, ప్రసవాలు తదితర కీలక ఆరోగ్య సూచికల ఆధారంగా పీహెచ్సిలు పనితీరును అంచనా వేయడం జరుగుతుందని చెప్పారు. పీహెచ్సీల పనితీరును అవుట్ పేషెంట్ సేవలు, ఇన్ పేషెంట్ సేవలు, ల్యాబ్ పరీక్షలు, గర్భిణీ స్త్రీలకు అందిస్తున్న వైద్య సేవలు, ప్రసవాల నిర్వహణ, టీకాల కార్యక్రమం, తల్లి-శిశు సంక్షేమ సేవలు, వ్యాధి నిరోధక చర్యలు వంటి పలు కీలక ఆరోగ్య సూచికల ఆధారంగా అంచనా వేయడం జరుగుతుందని వివరించారు. జిల్లాలో వైద్యాధికారులు, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, పారామెడికల్ సిబ్బంది, ఇతర ఆరోగ్య సిబ్బంది సమన్వయంతో ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించడం వల్ల రాష్ట్ర స్థాయిలో జిల్లాకు ఉత్తమ ఫలితాలు సాధ్యమయ్యాయని కలెక్టర్ అభినందించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు మరింత చేరువగా వైద్య సేవలు అందించడంలో పీహెచ్సీలు కీలక పాత్ర పోషిస్తున్నాయని, ప్రభుత్వ వైద్య సేవలపై ప్రజల్లో విశ్వాసం పెరుగుతోందని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇదే స్థాయి పనితీరును కొనసాగిస్తూ ప్రజలకు మరింత నాణ్యమైన, సమగ్ర వైద్య సేవలు అందించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది సేవా తత్వంతో పనిచేసి జిల్లాకు రాష్ట్ర స్థాయిలో గుర్తింపు తీసుకురావడం అభినందనీయమని కలెక్టర్ కొనియాడారు. ఇదే స్ఫూర్తితో మరింత మెరుగైన ఆరోగ్య సేవలు అందించేందుకు కృషి కొనసాగించాలని కలెక్టర్ సూచించారు.

విశాఖలో వైరల్ అవుతున్న గోల్డ్ కలర్ కారు

విజేత, విశాఖపట్నం : ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నంలో గత రెండు రోజులుగా ఓ బంగారు వర్ణపు కారు అందరినీ ఆకట్టుకుంటోంది. విశాఖలోని బీచ్ రోడ్డులో నిలిచిన ఈ కారు ప్రత్యేక ఆకర్షణంగా మారింది. బంగారు రంగుతో ఈ కారు మెరుస్తుండటంతో చాలా మంది దానిని చూసేందుకు ఆసక్తి కనబరుస్తున్నారు. కొంతమంది ఈ కారుతో సెల్ఫీలు దిగుతున్నారు. కారు యజమాని ఈ కారుకు బంగారు రంగు వేయించారు. యజమాని రవి మాట్లాడుతూ, తమకు జ్యువెల్లరీ వ్యాపారం ఉందని, అందుకే కారుకు బంగారపు రంగు వేయించినట్లు చెప్పారు. ఈ కారు తెలుగు రంగులో వచ్చిందని, కానీ విశాఖలోనే బంగారపు రంగును వేయించానని చెప్పారు. దీని కోసం రూ.1 లక్ష ఖర్చయిందని, పూర్తవడానికి నెల రోజులు పట్టిందని వెల్లడించారు. బంగారపు రంగు వేయడానికి ప్రత్యేకంగా కారణమేమీ లేదని, సరదాగా వేయించానని అన్నారు. దీనికి ఐదేళ్లు గ్యారెంటీ ఇచ్చినట్లు చెప్పారు.

పాస్టర్ అభినయ్ దర్శన్ పై దాడి ఓ డ్రామా అని తేల్చిన పోలీసులు

విజేత, అల్లూరి సీతారామరాజు జిల్లా : పాస్టర్ అభినయ్ దర్శన్‌పై హత్యాయత్నం కేసులో సంచలన విషయాలు వెలుగు చూశాయి. అతనిపై దాడి జరగలేదని, అదంతా ప్రణాళిక ప్రకారం ఆడిన పెద్ద నాటకంగా పోలీసులు తేల్చారు. సింపతీ కోసం, ఇతర వ్యక్తిగత కారణాలతో అతను ఈ హైడ్రామాకు తెరలేపినట్లు పోలీసులు గుర్తించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లిలో అభినయ్ దర్శన్‌పై హత్యాయత్నం జరిగినట్లు కేసు నమోదైంది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ చేపట్టగా, విస్తుగొలిపే విషయాలు వెల్లడయ్యాయి. ఇటీవల చింతపల్లి పరిసర ప్రాంతాల్లో తన కారుపై గుర్తుతెలియని దుండగులు దాడి చేశారని, తృటిలో తాను ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నానని అభినయ్ దర్శన్ చేసిన ప్రచారం అంతా నాటకమేనని పోలీసులు తేల్చారు. తనను చంపేందుకు ప్రయత్నించారని అతను నమ్మించే ప్రయత్నం చేశాడు. ఈ ఘటన జిల్లా వ్యాప్తంగా కలకలం రేపింది. అల్లూరి జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ క్షేత్రస్థాయిలో లోతుగా దర్యాప్తు చేపట్టారు. విచారణలో అసలు అభినయ్ దర్శన్‌పై దాడి జరగలేదని తేలింది. ఈ నాటకంలో అతడికి మరో ఆరుగురు సహకరించినట్లు పోలీసులు గుర్తించారు. అభినయ్ దర్శన్‌కు సంబంధించిన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాకు సంబంధించిన ఆడియోలు, వీడియో చాట్‌లు, కీలకమైన వైద్యుల నివేదికను పోలీసులు పరిశీలించారు. ఇదంతా ఫేక్ అటాక్ అని తేల్చారు. దాడి జరిగిందంటూ హైడ్రామా సృష్టించిన అభినయ్ దర్శన్, ఇతరులపై పోలీసులు చర్యలు తీసుకోనున్నారు.

రైతుల ఆదాయం పెంచేదిశగా పరిశోధనలు సాగాలి

- ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్

విజేత, (తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: రైతుల ఆదాయం పెంచేదిశగా ఉద్యాన విశ్వవిద్యాలయం సరికొత్త ఆలోచనలతో పరిశోధనలు చేయాలని శాసన సభ్యులు, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ సూచించా రు.మండలంలోని వెంకట్రామ న్న గూడెం డా.వై.ఎస్. ఆర్.ఉద్యానవిశ్వవిద్యాలయంకృషి విజ్ఞాన కేంద్రంలో మంగళవారం తేనె పెట్టెల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ తాడేపల్లిగూడెం లో ఉద్యాన విశ్వవిద్యాలయం ఉండటం అదృష్టంగా భావిస్తు న్నానన్నారు. ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు రైతుల సంక్షేమం కోసం అనేక పథకాలు చేపట్టారని, అందుకు అనుగుణంగా విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు ఆలోచనలు చేయాలని అన్నారు. అంతర పంటల విషయంలో రైతులకు మెరుగైన సలహాలు, సూచన లు అందిస్తే వివిధ రకాల వాణిజ్య పంటలు సాగు చేసి ఆదాయం పెంచుకునే అవకాశం ఉంటుందనీ చెప్పారు. కొబ్బరి అంతర్ పంటగా కోకో, పోక చెక్క తదితర పంటలను సాగు చేసి మంచి ఆదాయం సాధిస్తున్నార న్నారు. ఆయా భూముల రకాలను బట్టి ఏఏ పంటలు వేస్తే లాభసాటిగా ఉంటుంది అనే విషయంపై రైతులకు అవగాహన కలిగించాలని అన్నారు. వ్యవసాయాన్ని పరిశ్రమగా అభివృద్ధి చెందే విధంగా కృషి చేయాలని కోరారు. వ్యవసాయ ఉద్యాన వాణిజ్య పంటల్లో ఈ ప్రాంతం ప్రథమ స్థానంలో ఉండే విధంగా విశ్వవిద్యాలయం కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో తేనెటీగల పెంపకం దారులకు సబ్సిడీ పై తేనే పెట్టెలను పంపిణీ చేశారు. ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ కె.ధనుంజయ రావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమం లో విశ్వ విద్యాలయ అధికారు ల తోపాటు పాలూరి వెంకటేశ్వరరావు, పుల్లా బాబి, పసుమర్తి రామ లక్ష్మణ్, వర్తనపల్లి కాశి వాడపల్లి సుబ్బరాజు, కొనగల హరినాథ్, శనగన రాంబాబు, పసల కొండ అరసాల నారాయణ, కేతిరెడ్డి రాంబాబు, వేదపూడి వెంకటేశ్వర రావు,కూటమి నాయకులు పాల్గొన్నారు.

గొన్నాబత్తుల మల్లేశ్వరరావు కి జాతీయ తెలుగు సారస్వత పరిషత్ వాగ్దేవి పురస్కారం

విజేత, భీమవరం : భీమవరం పట్టణానికి చెందిన ఫోకస్ కళా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గొన్నా బత్తుల మల్లేశ్వరరావుకు భీమవరం ఎపి.హెచ్.బి కాలనీలో పద్మావతీ సమేత వేంకటేశ్వర కళ్యాణ మండపంలో జరిగిన జాతీయ తెలుగు సారస్వత పరిషత్ వారి వాగ్దేవి పురస్కారం అందజేసి సత్కరించారు. పరిషత్ సారది కార్యనిర్వాహక అధ్యక్షులు కేశిరాజు రామ్ ప్రసాద్ నిర్వాహణలో ఎందరో రాజకీయ, పురప్రముఖుల సమక్షంలో సినియర్ బిజెపి నాయకులు, ఎంపి పాకా సత్యనారాయణ ఏపీఐఐసి చైర్మన్,టిడిపిజిల్లా అధ్యక్షులు మరియు పోలిట్ బ్యూరో సబ్యులు మంతెన రామరాజు ఎంఎల్సి బొర్రా గోపిమూర్తి పద్మావతి సమేత వేంకటేశ్వర స్వామి మందిర అధ్యక్షులు కంతేటి వేంకటరాజు మరియు ఇతర ప్రముఖుల చేతుల మీదుగా జాతీయ సారస్వత అవార్డు అందు కున్నారు.ఈ సందర్భంగా ప్రముఖులు, కాలనీ ప్రముఖులు,మిత్రులు, శ్రేయో భిలాషులు మల్లేశ్వరరావుని అభినందించారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిన ఉమ్మడి వెంకట్రావు

విజేత , ప్రత్తిపాడు ప్రతినిధి : భారతీయ జనతా పార్టీలో జిల్లా ఉపాధ్యక్షులుగా పని చేసిన ఉమ్మడి వెంకట్రావు ఇటీవల పార్టీకి గుడ్ బై చెప్పారు.ఈ నేపథ్యంలో మంగళవారం విజయవాడ కాంగ్రెస్ కార్యాలయంలో పీసీసీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలో ఆహ్వానించారు.2019లో కాంగ్రెస్ పార్టీ నుంచి రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన వెంకట్రావు పార్టీలో పలు కీలక పదవులను అలంకరించి ప్రత్తిపాడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా బరిలో దిగారు.తధానంతరం రాజకీయ పరిణామాలు దృశ్య కాంగ్రెస్ పార్టీని వీడి భాజపాలో పనిచేశారు.వ్యక్తిగత కారణాలు దృశ్య ఇటీవల భాజపాను వీడాల్సి వచ్చింది.కాగా మాజీ కేంద్రమంత్రి కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు మల్లిపూడి మంగపతి పల్లంరాజు ప్రోత్సాహంతో మళ్లీ తన సొంత గూటికి చేరినట్లు చెప్పారు.ఆయనతోపాటు నియోజకవర్గాల్లోనే రౌతులపూడి మండలం కోట శ్రీను,రామగుర్తి సూర్యనారాయణ,యనమల రాజా,దంత శెట్టి చంద్రశేఖరు,గోన్ ఆఫ్ శ్రీనివాస్,యనమల కిరణ్,ఈ పి రమణ తదితరులను వైయస్ షర్మిల రెడ్డి కాంగ్రెస్ అందువలన కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఆంధ్ర ఇంచార్జ్ గణేష్ యాదవ్,జాయింట్ సెక్రెటరీ పాలక్ వర్మ, పీసీసీ కాకినాడ అధ్యక్షులు మాదేపల్లి సత్యానందరావు,పెద్దాపురం ఇంచార్జ్ మరకల సూరిబాబు తదితరులు ఉన్నారు.